# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 70 | హైదరాబాద్ | శనివారం 30-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




12లో

ఫోన్ కాల్ లీక్..
ఊడిన థాయిలాండ్ ప్రధాని పదవి!

## నేటి భారతం

- మీ కన్నీటి నుంచే కసి పుట్టాలి..
- ఎదురైనా అవమానాలు ఎన్ని ఉన్నాసరే..
- ఆ అవమానాలనుంచి ఎదగాలనే లక్ష్యం ఏర్పడాలి..
- నిన్ను ఎవరైతే ఎగతాళి చేశారో..
- వారే మనకోసం ఎదురుచూడాలి..
- నువ్వు ఉన్నతంగా ఆలోచించు..
- కష్టమో, నిష్ఠూరమో ఉన్నత శిఖరాలు అధిరోహించు..
- అప్పుడు నిన్ను తలదించుకునేలా చేసిన వారు..
- తలెత్తి నిన్ను చూసేలా నిలబడు..
- అవమానాలు, అపజయాలు అన్నది పెద్ద సమస్యలే కాదు..
- అనారోగ్యం సమస్య, చెడ్డపేరు సమస్య, ఆకలి అనేది మరో సమస్య..
- ఈ సమస్యల ముందు అవమానాలు ఒక లెక్కకాదు..
- దైవం మీద భారం వేయి.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకో..
- నీతిగా, నిజాయితీగా ప్రయత్నం చెయ్..
- అంతే.. అదే నీ విధి.. ఫలితం దానంతట అదే వస్తుంది..

# విశ్వాసం చూపే కుక్కలపై దౌర్జన్యకాండ తగదు..





12లో

- సమాజానికి ఇదొక సవాల్ అంటున్నారు..
- మిడి మిడి జ్ఞానంతో మాట్లాడే మాటలు ఇవి..
- సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని సైతం మార్చుకుంది..
- దీనినొక మాననీయ కోణంగా చూడాల్సిన అవసరం ఉంది..
- ఈ భూమ్మీద వాటికీ జీవించే హక్కు ఉంది..
- ఆ హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదు..
- కుక్కలను భైరవుడిగా పూజించే దేశం మనది..
- వాటికి పిచ్చి పట్టేలా చేస్తున్నది మనమే..
- ఆకలితో అలమటించే కుక్కలకు పిడికెడు అన్నం పెట్టగలిగామా..?
- క్షుద్బాధ తీరక అవి పిచ్చిగా మారుతున్నాయి..
- కుక్క కాటుకు రేబిస్ అనే వ్యాధి వస్తుంది..
- మరి మనిషి కాటు వేస్తే పాము విషం కన్నా ప్రమాదకరం..
- పోలీసు శాఖలో చురుగ్గా పనిచేసే కుక్కలు మనిషికంటే గొప్పవి..
- అలాంటి మనుషులను ఎందుకు సమాజంలో తిరగనిస్తున్నాం..
- మానవతా దృక్పథంతో అందరూ ఆలోచించాలి..
- ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఆ దిశగా పయనిస్తున్నాయి..
- వీధి కుక్కలా సంరక్షణకు పిలుపునిస్తోంది "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే...

## : టోక్యోలో మోదీ

- టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం
- ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా




12లో

## హైదరాబాద్‌లోని..
# పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం
- విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు
- ఫ్లైఓవర్ల కింద, బస్‌స్టాప్‌ల వద్ద తలదాచుకున్న ప్రయాణికులు 12లో





## రామసేతుకు జాతీయ హోదా

: కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు 12లో

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి
# లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

## : హరీశ్ రావు ఆగ్రహం

- ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- దేశానికి ఫ్రూట్ కేపిటల్, ఆక్వా హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ఉందన్న ముఖ్యమంత్రి
- రూ. 200 కోట్లు దాటిన ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడి
- 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్న సీఎం
- 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కింద ముందుకు రావాలని యువతకు పిలుపు




12లో



12లో

## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు

- మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత
- ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు
- సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి

# చైనాతో బంధంపై
## ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..



12లో

- చైనాతో సంబంధాల బలోపేతానికి భారత్ సిద్ధంగా ఉంది
- పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం అన్న ప్రధానమంత్రి మోదీ
- జపాన్ పర్యటనలో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి
- ఎస్సీఓ సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు ప్రధాని పయనం
- భారత్-చైనా బంధం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని వ్యాఖ్య

భారత శక్తి

## ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైం ది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎపుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ య ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి. కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడు లో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొ చ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీట ర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది. సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు.ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి.పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండ దు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి.మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి. రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉ న్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా. ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది.రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 3-4 రె ట్లు ఎక్కువగా ఉంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి -400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది.ఇది సాధారణంతో పోలిస్తే 10 రె ట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవా రం ఆర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్‌నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేలీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది. ఇది కచ్చితంగా సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు. ఇలాంటివి ప్రకృతి వైపరీత్యాల వల్లే ఎక్కువగా సంభవిస్తున్నాయి.బెంగాల్ బేలో ఏర్పడిన సైక్లోనిక్ స ర్క్యులేషన్ కారణంగా తెలంగాణలో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. నివాస ప్రాం తాలు, రవాణా మార్గాలు, రైల్వే లైన్లు, కాలువల గుండా తీవ్ర వరదలు సంభవించాయి. అనేక నివాసాలు, వాహనాలు, రోడ్లు, పంటలు, సామాజిక ఆస్తులు ప్రభావితమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎ ఫ్ సహాయక బృందాలు కాపాడటం లో నిమగ్నమయ్యాయి.విపరీత వర్షాలు వ చ్చిన సమయంలో సమాజానికి ఇబ్బంది లేకుండా, అలాగే వరద నీరు వృథా కా కుండా ఆ నీటిని ఒడిసిపట్టుకునే ఉపాయాలపై నిరంతరం దృష్టి ఉంచాలి. నాలా ల పునరుద్ధరణ, కాలువల్లో వ్యర్థాలు, ఆక్రమణల తొలగింపు వంటి సంస్కరణలతో జల ప్రవాహాలను సులభం చేయాలి. రాజధాని మొదలు చిట్ట చివరి టౌనూ, మం డలం వరకూ ఆసాంతం ప్రకృతి ధర్మానికి అనుగుణంగా ప్రణాళికా యుక్తి కావాలి.

# క్షమించేదే లే...

విజయవాడ, ఆగస్టు 29, (

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో చాలా మార్పు కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లడంలో దృష్టి పెట్టడం పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకోని రాజకీయ పరమైన నిర్ణయాలు ఈ సారి మాత్రం తీసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ఏమైనా తప్పులు చేస్తే వెంటనే చర్యలకు దిగేవారు కాదు. దానిపై సాగదీసేవారు. నాడు సోషల్ మీడియా ప్రభావం కూడా తక్కువగా ఉండటంతో అటువంటి ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలను వేసేవారు. పార్టీ వారినే పంపి అందులో నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేసేవారు. అయితే అంతకు ముందు అధికారంలో ఉ న్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించారు. అంతే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఎక్కువగా పార్టీ క్రమశిక్షణ కమిటీ, నిజనిర్ధారణ కమిటీలను నియమించి కాలయాపన చేస్తూ ఆ ఘటన మర్చిపోయిన తర్వాత షరా మామూలయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు. వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేయించారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉండేవి కావని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక గతంలో ప్రజా సమస్యలపై ఎవరైనా ఆందోళనలు చేసినా వెంటనే స్పందించే వారు కాదు. అలాగే విపక్ష నేతలు వెళ్లి అక్కడ పర్యటనలు చేసినా పట్టించుకునే వారు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు ఛార్జీల పెంపుదలపై ఆయన కఠినంగా వ్యవహరించారు నాడు. కానీ నేడు అలా కాదు. ఏ మాత్రం నిరసనలు, ఆందోళనలు కనిపించినా వెంటనే చంద్రబాబు రియాక్ట్ అవుతున్నారు. మిరప, పొగాకు, చిత్తూరు మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో విపక్ష నేత అక్కడ పర్యటనలకు చేయకముందే ఆ సమస్యపై స్పందించారు. తాజాగా దివ్యాంగులను నెలకు పదిహేను వేల రూపాయల పింఛన్లు తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆందోళనకు దిగితే వెంటనే స్పందించి అర్హులైన అందరికీ ఇస్తామని ఆయనే చెప్పారు. ఇక స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు కమర్షియల్ భవనాలకే పరిమితం చేయడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు చూసిన పార్టీ సీనియర్ నేతలు మాత్రం ఆశ్చర్యపోతున్నారు

దసరాకు 6 లక్షల మందికి గృహప్రవేశాలు

. దసరా పండగకు భారీ బహుమతి ఇచ్చేందుకు సిద్ధమయింది. మూడు లక్షల ఇళ్ల లో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరిభామానాలను చూరగొనే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఈ దసరా పండగ నాడు మూడు లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.దసరాకు మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించడంతో పాటు రానున్న సంక్రాంతి నాటికి మరో రెండు లక్షల ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది ఇళ్లులేని పేదలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు. సొంత ఇంటికోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపికబురు అందించినట్లయింది. వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పది లక్షల మందికి సొంత ఇళ్లను సమకూర్చాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. . ఇందుకు అనుగుణంగా కేటగిరీలుగా విభజించి వాటిని పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం ఇప్పటి వరకూ ఆరు లక్షల మందికి సొంత ఇళ్లు కావాలని తేలింది. దీంతో వచ్చే ఏడాదికి ఆరు లక్షల మందికి సొంత ఇళ్లను అందించేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ మేరకు అధికారులు పనులను ముమ్మరంపూర్తి చేశారు. ఇప్పటికే అనేక గృహాలు నిర్మాణానికి తుది దశకు చేరుకున్నాయి. మరికొన్నింటిలో చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి దసరా నాటికి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అదే సమయంలో నిధులకు సంబంధించిన ఇబ్బందులు కూడా లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# కుప్పంలో హిందల్కో

తిరుపతి, ఆగస్టు 29,

అంతర్జాతీయ అల్యూమినియం తయారీ సంస్థ హిందల్కో ఆంధ్రప్రదేశ్‌లో అడుగిడుతోంది. హిందాల్కో ఇండస్ట్రీస్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పెట్టుబడి పెడుతోంది. రూ. 586 కోట్లతో ఒక అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అల్యూమినియం ఉ త్పత్తులను మాత్రమే కాదు, యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌ల ఛాసిస్ (బాడీ) లను ప్రత్యేకంగా తయారు చేస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ధృవీకరించలేదు కానీ.. కుప్పంలో ప్లాంట్ ఏర్పాటు దాదాపు ఖరారు అయింది.కుప్పంలో ఉన్న పాత అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను కొనుగోలు చేసిన హిందల్కో అక్కడ తన కార్యకలాపాలు మొదలుపెడుతుంది. ఏపీ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీ పాలసీ 2025-30 కు అనుగునంగా ఈ సంస్థ ఏర్పాటవుతోంది. 2026 చివరి నాటికి నిర్మాణం పూర్తవుతుందని.. 2027 నుంచి కార్యకలాపాలు మొదలవుతాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా షుమారు 600 ఉద్యోగాల కల్పన జరుగుతుంది. బెంగళూరులోని ఫాక్స్‌కాన్ ఫెసిలిటీకి కుప్పం సమీపంలో ఉంటుంది. ఈ అనుకూలతను ఉ పయోగించుకుని కుప్పంలో యూనిట్ ప్రారంభం అవుతోంది.ఈ ప్రాజెక్ట్ కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాదు. "మేక్ ఇన్ ఇండియా" మరియు "మేక్ ఫర్ ది వరల్డ్" అంటున్న భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఇది ఒక ముందడుగు. ఇంతకు ముందు ఐఫోన్ విడిభాగాలను దిగుమతి చేసుకుని ఇక్కడ అసెంబ్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఆ ఫోన్లలో ఉపయోగించే చాసిస్‌ను ఇక్కడే తయారు చేస్తుండటం ఐఫోన్ మేకింగ్ ఇన్ ఇండియా డ్రీమ్‌లో కీలకమైన అంశం.ఆదిత్య బిర్లా గ్రూప్ లో ఒక ప్రముఖ సంస్థ అయిన హిందాల్కో, అల్యూమినియం మరియు రాగి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది.. ఆటోమొబైల్స్, విమానాలు, ప్యాకేజింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలకు ఈ సంస్థ కీలకమైన ఉత్పత్తులను అందిస్తుంది.యాపిల్ ఫోన్ల తయారీ యూనిట్‌ను ఏపీకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. తైవాన్‌కు చెందిన ఈ ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ కంపెనీ భారత్‌లో విస్తరణకు ప్రణాళికలు వేసుకుంటోంది. ఇప్పటికే ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. శ్రీ సిటీలో ఫాక్స్‌కాన్‌ను అసెంబ్లింగ్ యూనిట్ ఉంది. అప్పట్లో ఇక్కడ ఐఫోన్ టెస్టింగ్, అసెంబ్లింగ్ చేశారు. ఇంకా శ్రీపెరంబదూర్, బెంగళూరులో కూడా ఫాక్స్‌కాన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. ఇటీవలనే యూపీలో యూనిట్ ప్రారంభించడానికి సన్నాహకాలు చేస్తున్నారు. అయితే వియత్నాం తరహాలో పెద్ద ఎత్తున మాన్యుఫాక్చరింగ్ చేసేందుకు ఫాక్స్‌కాన్ సిటీని నిర్మించాలని ఆ కంపెనీ యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం చాలా రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి.ఇప్పటికే కుప్పంలో వ్యవసాయాధారిత పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. హిందాల్కో అక్కడ అడుగుపెడితే.. మరిన్ని పరిశ్రమలు అక్కడకు రావడానికి ఆస్కారం ఉంది. ఈ మధ్యనే నెల్లూరు- బెంగళూరు హైవే నుంచి కుప్పంకు నాలుగు వరుసల రహదారి నిర్మించారు. బెంగళూరుకు అతి దగ్గరగా ఉండటంతో దీనిని పారిశ్రామిక కేంద్రంగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఆపిల్ కిడ్స్ లో జాతీయ క్రీడా దినోత్సవం
## సీనియర్ క్రీడాకారుడు చంద్రపాల్ కు సన్మానం.

గోదావరిఖని

హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కల్యాణ్ నగర్ లోని శ్రీ యాపిల్ కిడ్స్ స్కూల్ లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ హాకీ క్రీడాకారుడు పోతుల చంద్రపాల్ ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు డాక్టర్ బాల్ త్రో పోటీ నిర్వహించి ముఖ్యఅతిథి చంద్రపాల్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ పిల్లలు క్రీడా మైదానాల్లో కనబడడం లేదని, విద్యార్థులు స్కూల్ తర్వాత తప్పకుండా తమకు వచ్చిన, నచ్చిన ఆటలు ఆడాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం క్రీడలపై ఆసక్తితో నూతనంగా క్రీడా ఉపాధ్యాయుడిని నియమించుకోవడం అభినందించదగిన విషయమన్నారు. అది పిల్లలలో క్రీడాసక్తిని పెంచుతుందని, తద్వారా విద్యార్థులు క్రీడలలో రాణించడానికి దోహదం చేస్తుందని, వారు ఉన్నతస్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉన్నతస్థాయి స్థానిక క్రీడాకారులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులను నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా తయారు చేస్తామని, అందుకు సీనియర్ క్రీడాకారులు తమకు సహకరించాలనికోరారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నియమితులైన క్రీడా ఉపాధ్యాయుడు సుదేశ్ కుమార్ ను సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.అరుణ, అకాడమిక్ హెడ్ ఫర్జాన, ఉపాధ్యాయులు దివ్యజ్యోతి, మౌనిక, స్రవంతి, క్షేమ, శర్మ, నిరీక్షణ న్యూస్ ప్రతినిధి శాంతి నిరీక్షణతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణం లోని రాహుల్ నగర్ , ఆటో నగర్ కాలనీలు ఖాళీ చేయిస్తున్న అధికారులు

నిర్మల్‌నిర్మల్ జిల్లా భైంసా లోని గడ్డెన్న వాగు ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తివేయడంతో లోతట్టు ప్రాంతమైన రాహుల్ నగర్, ఆటో నగర్ కాలనీల కు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశముంది. సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ లు రాహుల్ నగర్ కాలనీ వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఖాళీ చేయాలని సూచిస్తున్నారు. పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి అన్నీ వసతులు కల్పిస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

# పవర్ యత్నాలు...

విశాఖపట్టణం, ఆగస్టు 29,

జనసేన మూడు రోజుల పండగకు కొనసాగుతోంది. విశాఖ నగరం ఇందుకు వేదిక అయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు విశాఖ నగరంలోనే ఉండనున్నారు. జనసేన హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన తర్వాత తొలిసారి ఇంత భారీ స్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో పాటు పార్టీ శ్రేణులు, నేతల్లో నెలకొన్న నైరాశ్యం పారదోలేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ప్రయత్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ఏం సందిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకునే ప్రయత్నం పవన్ కల్యాణ్ చేయనున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వాటి ప్రభావం ఎంత మేరకు ప్రజల్లో ఉందన్న అంచనాలకు కూడా ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై కూడా పవన్ కల్యాణ్ పార్టీ నేతలలో చర్చించనున్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య సఖ్యత, సమన్వయం, సహకారం గురించి అడిగి తెలుసుకోనున్నారు. పదవుల విషయాన్ని పక్కన పెడితే అధికారుల తీరు గురించి కూడా ఆరా తీయనున్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి పది మంది చొప్పున ముఖ్య నేతలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ముఖాముఖి నిర్వహించే ఈ కార్యక్రమంలో 25 పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నేతలు పాల్గొంటారు. వారితో నియోజకవర్గాల్లో కూటమి పరిస్థితితో పాటు విపక్ష వైసీపీపై ఎలాంటి అభిప్రాయం ఉందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ తెలుసుకోనున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలతో జరిగే సమావేశాల్లో గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు పెండింగ్ లో ఉన్నవాటిపై కూడా పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. ప్రధానమైన హామీల పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయడానికి ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా పయనింప చేయడానికి పవన్ కల్యాణ్ ఈ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

# టీడీపీకి కేంద్రమంత్రి పదవి.. రాయలసీమకు ప్రాధాన్యం


తిరుపతి, ఆగస్టు 29, కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ప్రధాని మోదీ ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. దసరాకు ముందే క్యాబినెట్ ను విస్తరించి.. మరింతమందికి పదవులు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ఏడాది బీహార్ లో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో సైతం ఎన్నికలు రానున్నాయి. బీహార్లో ఎన్డీఏ కు ధీటుగా ఇండియా కూటమి ఉ ంది. అక్కడ అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీఏ సర్వశక్తులు ఒడ్డుతోంది. అందులో భాగంగా వీలైనంత కేంద్ర మంత్రి పదవులు ఆ రాష్ట్రానికి ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తమిళనాడులో అన్నా డీఎంకేతో కలిపి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. అందుకే ఆ రాష్ట్రానికి చెందిన బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు కేంద్ర క్యాబినెట్లో చోటు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. రాజ్యసభకు పంపించి కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఏపీకి సైతం ఈసారి ఒక మంత్రి పదవి ఇవ్వడం ఖాయమని సమాచారం.)టిడిపి కూటమి ఘనవిజయం సాధించింది. 21 ఎంపీ స్థానాలను సైతం కైవసం చేసుకుంది. 16 ఎంపీ స్థానాలను తెలుగుదేశం పార్టీ, మూడు పార్లమెంట్ స్థానాలను బిజెపి, రెండు స్థానాలతో జనసేన నిలిచింది. ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఏపీలో కూటమి దోహదపడింది. ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలకు కేంద్రమంత్రి పదవులు దక్కాయి. భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర మంత్రులు అయ్యారు. అయితే తెలుగుదేశం పార్టీకి మరో కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని మోడీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది.కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్రాకు చెందిన నేత. పెమ్మసాని చంద్రశేఖర్ కోస్తాంధ్రకు చెందిన ఎంపీ. అందుకే ఈసారి రాయలసీమకు మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. అయితే అనంతపురం తో పాటు చిత్తూరు ఎంపీ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అదే సమయంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరు కూడా బయటకు వచ్చింది. మంచి వాగ్దాటి ఉన్న మహిళ నేతగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. లోక్సభలో సైతం తనదైన శైలిలో ప్రసంగిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులను సైతం గట్టిగానే ఎదుర్కొంటున్నారు. ఆపై విద్యాధికురాలు కూడా. కుటుంబ నేపథ్యం కూడా ఆమెకు కలిసి వస్తోంది. ఆది నుంచి బైరెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీలో కొనసాగింది.

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

మంచిర్యాల

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల సామాగ్రి నిలువ చేశారు ప్రదేశం భోజనశాల విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి




విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారుఅనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్ మండల విద్యాధికారి కృష్ణమూర్తి ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎ. పి. ఎం. బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముట్టడి...

జమ్మికుంట, ప్రజాక్రాంతి ఆగస్టు 29...న్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి, గురువారం ఉదయం రెండు గంటలు వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ లలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, దృష్టికి భాదితులు తీసుకురాగా, స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించలేదని, వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా, అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్ , ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా? వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా,? లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీశారు, నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని అడగడం, నువ్వు అధికారివా, లేకా రాజకీయ నాయకుడివా అని ఎద్దేవా చేశారు, నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు...

# పవర్ వాడేసుకుంటున్న మోషే రాజు...

విజయవాడ, ఆగస్టు 29,

ఏపీలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయంగా కూడా అత్యంత బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. కూటమి అంటేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నేత మాత్రం టిడిపి కూటమికి లెక్కచేయడం లేదు. డోంట్ కేర్ అంటూ తేల్చి చెబుతున్నారు. కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు సరి కదా.. ఏకంగా ప్రభుత్వాన్ని ఢీకొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోనీ పవర్ ఫుల్ నాయకుడు అనుకుంటే అది కాదు. వైసిపి పట్ల అంత అభిమానం ఎందుకంటే.. జగన్ పిలిచి మరి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరా నేత? అంటే.. మండలి చైర్మన్ కొయ్య మోసేన్ రాజు.తాజాగా శాసనమండలి కార్యదర్శి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీ పదవి పొందిన జయ మంగళం వెంకటరమణ కొద్ది నెలల కిందట జనసేనలో చేరారు. వైసిపి ద్వారా తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. నెలల తరబడి పెండింగ్లో పెట్టారు. దీంతో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శాసనమండలి కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. దీంతో మండలి చైర్మన్ మోసేన్ రాజు వ్యవహార శైలి మరోసారి చర్చకు వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సైతం బయటకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో జగన్ పేరు సైతం వినిపిస్తోంది. ఇటువంటి సమయంలో కూడా మండల చైర్మన్ మోసేన్ రాజు కఠినంగా వ్యవహరిస్తుండడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడం మాత్రం చర్చకు దారితీస్తోంది.మండలి చైర్మన్ మోసేన్ రాజు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మోసేన్ రాజు. 1987లో భీమవరం పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచారు. వరుసగా నాలుగుసార్లు కౌన్సిలర్ అయ్యారు. 2009లో కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో పశ్చిమగోదావరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ జగన్ పిలుపుమేరకు 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉండి శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా వ్యవహరించారు. 2021 జూన్ 14న ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అదే ఏడాది నవంబర్లో మండలి చైర్మన్గా మోసేన్ రాజును నియమించారు జగన్మోహన్ రెడ్డి. ఏకంగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఆ కృతజ్ఞతతోనే ఎన్ని రకాల ఒత్తిళు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదు. ఆమోదించిన మరుక్షణం ఓ ఆరు ఎమ్మెల్సీ స్థానాలు టిడిపి కూటమి ఖాతాలో పడతాయి.ప్రస్తుతం మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జాఖియా ఖానం, జయ మంగళం వెంకటరమణ వంటి వారు రాజీనామా చేశారు. కేవలం కూటమి ఖాతాల్లో ఎమ్మెల్సీ పదవులు పడేందుకే వీరంతా రాజీనామా బాట పట్టారు. అయితే దీనిని గ్రహించిన మండలి చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించడం లేదు. అందుకే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శాసనమండలి కార్యదర్శికి నోటీసులు జారీచేసింది. దీనికైనా మూసేన్ రాజు స్పందిస్తారో? లేదో? చూడాలి.

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు

గుంటూరు, ఆగస్టు 29,

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు.చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు.అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# పేదలకు అశ్రయంగా ఉండడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

## - క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్

కమాన్ పూర్లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అనవేన రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు రాజ్ కుమార్ పుట్టిన రోజు తీసుకొన్న మంచి నిర్ణయాన్ని అభినందిస్తునమని అలాగే సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు అన్నదే మా లయన్స్ క్లబ్ ప్రధాన ధ్యేయమని, వీలు అయినంత వరకు పేద కుటుంబాలకు చేయూతనివ్వడం లయన్స్ క్లబ్ యొక్క బాధ్యతగా భావిస్తున్నాము.పేద ప్రజల అండగా నిలబడటవే నిజమైన సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ సభ్యుల సహకారంతో మరింత విస్తృతంగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా

## - పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ
## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోపు తెలియజే యాలని, 31 వరకు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఈ నెల 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుగాలి ఇష్యూ లిట్మస్ టెస్ట్....

కర్నూలు, ఆగస్టు 29, (

సోషల్ మీడియా హోరెత్తుతోంది. పవన్ న్యాయం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.. 'సుగాలి ప్రీతి' తల్లి ఆమరణ దీక్షకు రెడీ కావడంతో అన్నీ వేళ్లు పవన్ కళ్యాణ్ వైపే చూపిస్తున్నాయి. గత ఎన్నికల వేళ ఏ వివాదాన్ని అయితే తీసుకొని రాజకీయంగా మైలేజ్ పొందిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పుడే అదే ఆయన మెడకు చుట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుగాలి ప్రీతి కేసు మరోసారి కీలక చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.గత ఎన్నికల సమయంలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, సుగాలి ప్రీతి తల్లికి 'తొలి సంతకం సుగాలి ప్రీతి కేసుపైనే ఉంటుంది' అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అయితే, డిప్యూటీ సీఎం అయ్యి 14 నెలలు దాటినా, ఈ హామీ నెరవేరకపోవడం గమనార్హం. ప్రస్తుతం సుగాలి ప్రీతి తల్లి జనసేన రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమవడం పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికే పెద్ద సవాలుగా మారింది.ఒక రాజకీయ నాయకుడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, అది వారి విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పవన్ కళ్యాణ్ స్వయంగా లేవనెత్తిన ఈ సున్నితమైన అంశంపై ఇప్పుడు మౌనం వహించడం, 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాడుకున్నారు, అధికారంలోకి వచ్చాక మర్చిపోయారు' అనే అపోహలను బలపరుస్తోంది. ఈ వ్యాఖ్య సుగాలి ప్రీతి తల్లి నుండి రావడం ఆయనకు మరింత ఇబ్బందికరంగా మారింది.జనసేన–టీడీపీ కూటమి అధికారంలో ఉన్నందున, పవన్ కళ్యాణ్ మౌనం కేవలం ఆయన వ్యక్తిగత ప్రతిష్టనే కాకుండా, మొత్తం కూటమి యొక్క ఇమేజ్ను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో నమ్మకాన్ని నిలుపుకోవాలంటే, నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.సుగాలి ప్రీతి తల్లి ఉద్యమం మరింత ఉధృతమైతే, మీడియా, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తాయి. అప్పుడు పవన్ కళ్యాణ్ 'హామీలు ఇచ్చి నెరవేర్చని నాయకుడు' అనే ముద్ర నుండి బయటపడటం చాలా కష్టమవుతుంది. ఇది భవిష్యత్ ఎన్నికలలో జనసేన ? కూటమికి నష్టం కలిగించవచ్చు.మొత్తంమీద, సుగాలి ప్రీతి కేసు పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికి ఒక లిట్మస్ టెస్ట్. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, ఆయన విశ్వసనీయత దెబ్బతినడం ఖాయం. ఈ సమస్యపై తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఆయన రాజకీయ భవిష్యత్తుకు డ్యామేజ్ తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆమణరదీక్ష

లక్ష్మీ గార్డెన్ లో రాజు నాయక్, పార్వతి దంపతులు నివసించేవారు. వీరి కుమార్తె సుగాలి ప్రీతి భాయి కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదివేందుకు చేరింది. అక్కడ చదువుతుండగానే 2017 ఆగస్టు 19న ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయినట్లు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది. అయితే సుగాలి మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు.. తమ కూతురిపై పాఠశాల యజమాని కొడుకులు చేయకూడని పని చేసి చంపేశారని ఆరోపించారు. ప్రీతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సైతం ఆమెపై దారుణం జరిగిందని స్పష్టం చేశారు. దీనిపై నివేదిక కూడా ఇచ్చారు.

ఈ ఆధారాలతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యజమానితో పాటు అతడి కుమారులు నిందితులని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అసలు విషయాలు తేల్చేందుకు అప్పటి కర్నూలు జిల్లా కలెక్టర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అయితే మృతదేహం పై ఉన్న గాయాలు, అక్కడి దృశ్యాలపై కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. ఆమెపై చెయ్యకూడని పని చేసి అంతమొందించారని నివేదిక ఇచ్చింది. అయితే అప్పుడు పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులను అరెస్టు చేశారు. అయితే కేవలం 23 రోజులు మాత్రమే జైల్లో ఉన్నవారు బెయిల్ తెచ్చుకున్నారు. దీనిని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు సుగాలి ప్రీతి తల్లిదండ్రులు. అటు తరువాత ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. అయితే విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించారు. ఆర్థిక సాయం కూడా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను అరెస్టు చేస్తామని.. కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న దాని గురించి ఇప్పుడు పట్టించుకోవడం లేదు. పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు తల్లిదండ్రులు వస్తున్న అపాయింట్మెంట్ దొరకడం లేదు. అందుకే సుగాలి ప్రీతి తల్లి పార్వతి దేవి ఈరోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తామంటూ హెచ్చరించారు. మరి ఈ పరిణామాలు ఎంతవరకు దారితీస్తాయో చూడాలి.

## విజయనగరంలో పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు

విజయనగరంలో రైల్వేస్టేషన్ సిగ్నల్ వద్ద గూడ్స రైలు పట్టాలు తప్పింది. మూడు బోగీలు ట్రాక్ పక్కకి ఒరిగిపోయాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది.

## విశాఖలో నడి రోడ్డుపై ఆర్టీసీ బస్సు దగ్ధం

విశాఖ

విశాఖ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న బస్సు నుంచి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశాడు. అందరూ చూస్తుండగానే బస్సు కాలిపోయింది. ఇంజిన్ నుంచి మంటలు రావడంతోనే ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ పేర్కొన్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.

## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం:

రాజన్న సిరిసిల్ల

ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ..ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం..

అవనిగడ్డ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పాలకాయతిప్ప గ్రామ సమీపంలోని సముద్ర అల్లకొల్లంగామారి,అల్లలు సుమారు ఎనిమిది మీటర్ల ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి..

సముద్ర అల్లకొల్లంగామారిటంతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు..వేట నిలిపివేయటంతో వేట బోట్లు పాలకాయతిప్ప సీంకు వద్దనిలిచిపోయిన్నాయి.. మత్స్యకారులు వలలు రిపేరు చేసుకుంటున్నారు

ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న కృష్ణా సాగరసంగమం, సముద్ర తీరం వద్దకు భద్రతా కారణాల దృష్ట్యా పర్యాటకులను,ఎవరినీ వెళ్లనీయకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మైరైన్,అటవి శాఖ అధికారులు గేట్టు మూసివేశారు..

వరద ప్రవాహం అధికంగా ఉండటంతో కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తోంది.. హంసలదీవి గ్రామాలసమీపంలోని కృష్ణా కరకట్ట కొతకు గురవుతుందేమోనని తీరప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు

## జమ్మికుంటలో యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు....

జమ్మికుంట,

యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ, జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్, ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్, మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున, ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్, కుమార్, ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొన్నగంటి సురేష్, కుమార్, ప్రశాంత్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు....

# వరద నీటితో ఉరకలేస్తున్న గోదావరి

ఏలూరు

అఖండ గౌతమి గోదావరి వరద నీటితో ఉరకలేస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉపనదుల వరద నీరు గోదావరిలో చేరడంతో వరద నీటిమట్టం గంట గంటకూ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం గురువారం సాయంత్రం 38.60 అడుగులుగా నమోదైంది. అక్కడ నీటి ప్రవాహం 7,45,596 క్యూసెక్కులు ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ నీటిమట్టం మరింతగా పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికను దాటే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 38 అడుగులు దాటడంతో ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పలు గ్రామాలు తిరిగి జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై వరద బాధిత గ్రామాలకు నిత్యావసరాలు పంపే చర్యలు చేపట్టింది. గోదావరి వరద పోలవరం ప్రాజక్టుకు చేరడంతో స్పిల్వే వద్ద ఎగువన 31.420 మీటర్లు, దిగువన 22.410 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఎగువ కాఫర్డాం వద్ద 31.950 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 22.00 మీటర్ల నీరు ఉంది. దీంతో స్పిల్వే గేట్లు తెరిచి 7,41,269 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి వరదతో కుకునూరు, వేలేరుపాడు మండలాలకే ప్రధానంగా ముప్పు పొంచి ఉంది. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె వెట్రిసెల్వి ఆదేశించారు. వరద పెరుగుతున్న దృష్ట్యా ప్రజలెవరూ నదిలోకి వెళ్లవద్దని, చేపలు పట్టడం ఈతకు వెళ్ళడం చేయవద్దని ఆమె ప్రజలకు సూచించారు. ఇప్పటికే అధికారులు ఆయా వరద బాధిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉన్నారని ఆమె తెలిపారు.

ఇదిలా వుండగా ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం వద్ద ఉన్న తమ్మిలేరు రిజర్వాయర్కు వరద నీరు భద్రాద్రి - కొత్తగూడెం జిల్లానుండి వచ్చి చేరుతోంది. తమ్మిలేరు ప్రాజక్టులో వరద నీటిమట్టం 341.38 అడుగులుగా నమోదయింది. ప్రాజక్టులోకి 648 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 58 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజక్టుకు సమాంతరంగా ఉన్న గోనెలవాగులో నీటి మట్టం 341.06 అడుగులుగా నమోదైంది. తమ్మిలేరు రిజర్వాయర్లోకి 353 అడుగులకు చేరుకుంటే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతున్నప్పటికీ, సత్తుపల్లి తాలూకాలోని బేతుపల్లి అలుగు భారీ వర్షాలకు నిండి వరద పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

# స్మిత కు ఏమైంది... 6 నెలల లాంగ్ లీవ్

హైదరాబాద్, ఆగస్టు 29,

కెసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చినప్పుడు.. తెలంగాణలో ముఖ్యంగా సీఎంవోలో స్మిత సబర్వాల్ చక్రం తిప్పారు. మిషన్ భగీరథ ప్రత్యేక అధికారిగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. అప్పట్లో ఒకానొక సందర్భంలో ఆమె నెక్స్ట్ టు సీఎం గా ఉండేవారు. ఈమెతో పాటు ప్రియాంక వర్గీస్ అనే మహిళ అధికారిణి కూడా అత్యంత కీలకంగా వ్యవహరించేవారు. స్మితా సబర్వాల్ ను కించపరుస్తూ ఓ మ్యాగజిన్ అడ్డగోలుగా కార్టూన్ ప్రచురించినప్పుడు.. లీగల్ నోటీసులు పంపించారు. అయితే ఈ కేసు విచారణకు స్మిత సబర్వాల్ ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఉపయోగించారు. దీనినిబట్టి అప్పటి ప్రభుత్వంలో ఆమె స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్మితను పక్కన పెట్టారు. ప్రాధాన్యం లేని పోస్టు కట్టబెట్టారు. అయితే పలు సందర్భాల్లో స్మిత తన అసంతృప్తిని పరోక్షంగా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లో కీలకమైన ఫైల్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్మిత సహకరించలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. పైగా కల్లబొల్లి కబుర్లు చెప్పారని కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించడం విశేషం.. అప్రధాన్య పోస్ట్ కేటాయించిన తర్వాత స్మిత ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేయడం మొదలుపెట్టారు. వాటిని సహజంగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ప్రధానంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఇది కొద్ది రోజుల వరకు విజయవంతంగా నడిచింది. ఆ తర్వాత ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించడంతో స్మిత తన దూకుడు తగ్గించుకోవలసి వచ్చింది. అయితే ఇప్పుడు స్మిత వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.. ఆమె ఒక సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వ్యక్తం చేశారు..స్మిత సబర్వాల్ ప్రస్తుతం లాంగ్ లీవ్ లో ఉన్నారు. ప్రభుత్వం ఆమెకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేసింది. ఆగస్టు ఒకటి నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకు ఆమె సెలవులో ఉంటారు. ఆమె ధమనులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఆమెకు వచ్చిన వ్యాధిని వెర్టెబ్రల్ ఆర్టిరీ డిసెక్షన్ అని పిలుస్తారు. ఈ వ్యాధి సోకిన వారికి వెన్నుపూస ధమని తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మెదడు, వెన్నెముకకు ఆక్సిజన్ సరఫరా చేసే ఈ ధమనిలో మూడు కణజాల పొరలలో ఒకటి లేదా రెండు చీలిపోతాయి. అందువల్ల రక్త ప్రవాహం ప్రభావితమవుతుంది. ఆక్సిజన్ కూడా మెదడుకు సరిగ్గా ఉండదు. వెన్నెముక కూడా ప్రభావితమవుతుంది. ఇది ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అరుదైన సందర్భాల్లో ప్రాణాలు కూడా పోవచ్చు. ప్రస్తుతం ఈ వ్యాధికి స్మిత సబర్వాల్ చికిత్స తీసుకుంటున్నారు..” ఇది చాలా నొప్పితో కూడుకున్న ప్రక్రియ. కొన్ని నెలలుగా నేను ఈ వ్యాధితో బాధపడుతున్నాను. చికిత్స పూర్తి అయిన తర్వాత నేను మళ్ళీ బలంగా రూపాంతరం చెందుతానని” సెల్ఫీ వీడియోలో స్మిత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్మిత సెల్ఫీ వీడియో నేపథ్యంలో నెట్టింట రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

# బీజేపీ, బీఆర్ఎస్... విలీనమేనా..

హైదరాబాద్, ఆగస్టు 29,

బండి సంజయ్, కేటీఆర్ యాదృచ్ఛికంగానే కలిసి ఉండవచ్చు.. వరద బాధితులను కాపాడాలనే కృత నిశ్చయం వారిద్దరిలోనూ ఉండవచ్చు. అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు. అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం.. చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహగానాలు తెరపైకి వస్తాయి. ఆ తర్వాత జరగాల్సిన పని జరిగిపోతూ ఉంటుంది. దానివల్ల సమాజానికి ఉపయోగం ఉంటుందా.. లేదా.. అనే విషయాలను పక్కన పెడితే జరగాల్సిన చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఒక రకమైన చర్చ నడుస్తోంది.బండి సంజయ్, కేటీఆర్ పరస్పరం తారసపడ్డారు కాబట్టి.. ఇదేది యాదృచ్ఛికమైన కలయిక కాదు. వారిద్దరూ అనుకోని కలిశారు. వారిద్దరు మాత్రమే కాదు కమలం, కారు కూడా త్వరలో కలిసిపోతున్నాయి. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి. అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద.. గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియదు గాని.. ఈ తరహా విశ్లేషణలకైతే అడ్డు అదుపు లేకుండా పోతోంది. వీటిని అటు బిజెపి నాయకులు గాని.. ఇటు గులాబీ పార్టీ నాయకులు గాని ఖండించడం లేదు.. దీంతో వీటి వ్యాప్తికి అడ్డుకట్ట పడడం లేదు.ఇటీవల జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత పలుమార్లు మీడియాతో మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిగా మాట్లాడారు. ఇందులో కారు, కమలం దోస్తీకి సంబంధించిన చర్చ వచ్చింది. గతంలో తాను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తను అడ్డుకున్నట్టు కవిత ప్రకటించారు. అయితే ఇప్పుడు కవితకు, కల్వకుంట్ల తారక రామారావుకు రాజకీయంగా విభేదాలు ఏర్పడ్డాయి. ఈ అన్నాచెల్లెళ్ల మధ్య అగాధం పూడ్చలేని స్థాయికి చేరుకుంది. దీంతో ఎవరి రాజకీయ భవిష్యత్తును వారు వెతుక్కుంటూ ప్రయాణం సాగిస్తున్నారు..జాతీయ రాజకీయాలను కాస్త పక్కన పెడితే.. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కాలంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అందులో ప్రధానంగా వినిపిస్తున్న చర్చ బిజెపి, కారు పార్టీ కలిసి పోతాయని.. గులాబీ బాస్ కుమార్తె మద్యం వ్యవహారంలో జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు కమలం, కారు దోస్తీ గురించి చర్చ జరిగిందట. ఒకానొక సందర్భంలో కారు పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు.. తన సోదరికి బెయిల్ ఇప్పిస్తే.. ఈ కేసు నుంచి తప్పిస్తే తన పార్టీని కమలంలో విలీనం చేస్తానని మాట కూడా ఇచ్చాడట. ఇదే విషయాన్ని ఇటీవల ఓ పార్లమెంట్ సభ్యుడు బయటపెట్టారు.. దానిని గులాబీ పార్టీ నాయకులు ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరిగింది అదే అని చర్చ మొదలైంది. అంతేకాదు ఇటీవల జాగృతి అధినేత్రి కూడా కారు, కమలం దోస్తీ గురించి మాట్లాడారు.. అయితే దానికి తాను ఒప్పుకోలేదని కుండ బద్దలు కొట్టారు. ఈ పరిణామాలు జరగబోయే విలీనానికి సూచికలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వాటికి బలం చేకూర్చుతూ కేటీఆర్, బండి సంజయ్ గురువారం పరస్పరం తారసపడ్డారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు.. ఉప్పు నిప్పులాగా ఉండే వీరిద్దరూ పరస్పరం ఎదురు పడటం.. కుశల ప్రశ్నలు వేసుకోవడం ఒకరకంగా చూసేవారికి ఆనందాన్ని కలిగించింది.. అయితే ఈ కలయికను ఏదో యాదృచ్ఛికంగా జరిగింది అనుకోవద్దని.. దీని వెనక చాలానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఎందుకంటే తెలంగాణలో పాగా వేయాలని కమలం పార్టీ అనుకుంటున్నది. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పార్టీకి అనుకున్నంత బలం లేదు. అలాంటప్పుడు కారుతో దోస్తీ కడితే తెలంగాణలో సంయుక్తంగా అధికారం దక్కించుకోవచ్చనేది కమలం పార్టీ ప్లాన్. అయితే ఇది వర్క్ అవుట్ అవుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం త్వరలోనే లభిస్తుంది. కమలంతో దోస్తీకి కేటీఆర్ కూడా సుముఖంగా ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పుడు పార్టీలో పెతనం కూడా కేటీఆర్ దే కావడంతో.. అంతిమంగా ఆయన ఏం చెబితే అదే ఫైనల్ అవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైతే ఇలానే సాగుతున్నాయి చర్చలు. భవిష్యత్ కాలంలో ఏ వైపు టర్న్ తీసుకుంటాయి.. ఎలా మారిపోతాయి అనేది చూడాల్సి ఉంది. నాడు కవిత తిరస్కరించింది కాబట్టి.. ఇప్పుడు కమలంతో దోస్తీని తాను నెరవేర్చబోతానని కేటీఆర్ భావిస్తున్నట్టు.. అందులో భాగంగానే కమలం పార్టీతో కలిసిపోతున్నట్టు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి.. అయితే ఇందులో ఇంతవరకు నిజం ఉందో తెలియదు గానీ.. కవిత మాట్లాడిన మాటలకు కేటీఆర్ చేస్తున్న చేష్టలు వ్యతిరేకంగానే ఉన్నాయి. రోజులు గడిస్తే గాని ఇటువంటి విషయాలపై క్లారిటీ రాదు.. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలలో శాశ్వతమైన మిత్రులు ఉండరు. అలాగే శాశ్వతమైన శత్రువులు కూడా ఉండరు. స్థూలంగా చెప్పాలంటే రాజకీయం అనేది ఒక వైకుంఠపాళీ లాంటిది. ఎవరి అవసరాలకు తగ్గట్టుగా వారు అడుగులు వేస్తుంటారు. ఆ అడుగులను వారు సుస్థిరం చేసుకుంటారు. దీనికోసం ఎంతకైనా తెగిస్తారు. ఎక్కడదాకయినా వెళ్తారు. ఇందులో బిజెపి ప్రథమం కాదు. భారత రాష్ట్ర సమితి చివరిది కాదు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఈ ఏడాది సెప్టెంబర్ 30వ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు,అవకతవకలు జరిగితే కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డా.దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇంఛార్జ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

## సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన

విశాఖ

విశాఖపట్నం లో జరుగుతున్న ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఁఖఅఎ) ఆధ్వర్యంలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ జరుగుతోంది. ఈ సమ్మిట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులు, ఎగుమతిదారులు, పరిశోధకులు, టెక్నాలజీ ప్రొవైడర్లు హాజరయ్యారు. ఫ్ుడ్



ప్రాసెసింగ్, బేవరేజ్, ఆక్వా, ఇతర వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో ఉన్న అపారమైన అవకాశాలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాలసీలపై సీఎం సదస్సులో వివరించారు. ఫుడ్, సీఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో టీపీసీఐ సదస్సు నిర్వహిస్తోంది.

ఆహార ఉత్పత్తి, ప్రాసెసింగ్ పరిశ్రమల్లో పెట్టుబడులు, ప్రముఖ పరిశ్రమలు, ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని కలుపుతూ ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. దేశంలోని ఆక్వా రంగంలో కీలకంగా ఉన్న ఏపీలో అత్యుత్తమ బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్ పోర్ట్ లింకేజి, గరిష్ట ఉత్పత్తి లక్ష్యాల దిశగా నడిపేలా సదస్సులో చర్చలు జరగుతున్నాయి. ఏపీలోని ఆగ్రో క్లైమాటిక్ జోన్ల ఆధారంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల సప్లై చెయిన్, నాణ్యత, బ్రాండింగ్, అంతర్జాతీయ మార్కెట్లపై సమ్మిట్ లో చర్చ జరిగింది. స్మార్ట్ కోల్డ్ చైన్, లాజిస్టిక్స్ సదుపాయాల కల్పన, నష్టాల నివారణ, ఏడాది పాటూ కొనసాగేలా నిల్వ చేసే విధానాలపై చర్చ జరిగింది.

## పాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆసుపత్రులు సామాజిక ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలుఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# పోటీకి సై అంటున్న యువత

మహబూబ్ నగర్, ఆగస్టు 29,

స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పం చ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామా ల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అను గుణంగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటేస్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు.గ్రా మాల వారిగా ఉన్న ఓట్లను పరిశీలిస్తూనే ఆ యా వర్గాల వారితో మంతనాలు జరుపుతూ పోటీకి సన్నద్ధ మవుతున్నారు. గతం లో పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు ధీ టుగానే పోటీ చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఉన్నత విద్యావంతులతో పాటు వ్యాపారాల్లో ఉన్నవారు ఈ పదవు లపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలు చేస్తున్నా రు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కలుస్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.వనపర్తి, గద్వాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పె ట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవు తున్నారు. గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వ హిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్ర యత్నాలు చేస్తు న్నారు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎ స్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుం చి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులను కలు స్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వనపర్తి, గద్వాల జిల్లా పరిధిలో ఈ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టేందుకు అధికారులు ఆ దిశగా తమ పనులను చేసుకుంటున్నారు. ఆయా జిల్లాల పరిధి లో గ్రామాలకు అనుగుణంగా ఓటరు జాబి తా లను ప్రకటించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల పనులకు సంబంధించిన ఆ ర్డర్ పనిని పూర్తి చేసే దిశలో ఉన్నారు.ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ ను ప్రకటించి ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వి ధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు . గ్రా మాల్లో సర్పంచ్ ఎన్నికలతో పాటు మండల స్థాయి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే విధంగా అన్ని సిద్ధం చేశారు. ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ మంది యువ నేతలు సిద్ధమవుతున్నారు.గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీ టీసీలుగా పనిచేసిన వారితో పాటు కొత్తతరం నేతలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీ క్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకం గా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై దృష్టి పెట్టి పనులను చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఆయా పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసిన నేతలతో పాటు పార్టీ గ్రామ, మండల శాఖ, జిల్లా శాఖలో పనిచేసిన కీలక యువ నేతలు ఈ పోటీ కోసం ఏ ర్పట్లను చేసుకుంటు న్నారు. ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతు న్నారు.సర్పంచ్, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎన్ని కయితే ఐదేళ్ల పా టు పదవుల్లో ఉండే అవకాశం ఉండటంతో యువకులు ఎక్కువగా దృష్టి పెట్టా రు. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎంపికయితే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉండటంతో విద్యావంతులు, చేసుకునే యువత మొగ్గు చూపుతున్నారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ముందస్తుగానే పోటీ కోసం యువ నాయకులు త మ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ పదవులకు ఎంపిక అయితే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండటంతో ఎంతయినా ఖర్చు చే సేందుకు సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాల నునిర్వ హిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ సామాజిక స మీకరణాలకు అనుగుణంగా వారి మద్దతు ను కూడగట్టే ప్రయ త్నాలు చేస్తున్నారు.గ్రా మాల్లో కొంతమేర ఖర్చుపెడుతూ పోటీకి స న్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో జరిగే పెళ్లిళ నుంచి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకుంటే సతీమణులతో పాటు కుటుంబంలోని ఎవరినైనా పోటీలో ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పిటిసీ పదవులపై దృష్టి ప్రయత్నా లు చేస్తున్నారు. పోటికోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ నుంచే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఎక్కువ మంది సి ద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఈ ఎన్నిక లపై తీసుకునే నిర్ణయం ఆధారంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది యువ నేతలు ఈ పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా పోటీకి సన్నద్ధమవు తున్నారు.గ్రామ స్థాయిలో సర్పంచ్ కీలకం కావడం వల్ల పనులు చేసే అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు. పదవిలో ఉంటే అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మొ త్తంగా జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు ఎప్పు డు నిర్వహించిన సీనియర్ నేతలకు మాత్రం యువత నుంచి ఈ దఫా పోటీ తప్పే పరిస్థితి లేదు.

## గండిపేట్ చెరువు 8 గేట్లు ఐదు ఫిట్స్ లెవెల్ లో ఎత్తివేత

రంగారెడ్డి

గండిపేట చెరువు ఎనిమిది గేట్లు ఐదు అడుగుల మేరకు ఎత్తివేసారు. ఒక్కసారిగా భారీగా వరద నీరు గండిపేట్ చెరువులోకి చేరడంతో ప్రజలంతా అప్రమత్తం ఉండాలని ముందస్తుగానే అధికారులు హెచ్చరించి వరద నీటిని విడుదల చేశారు.

ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న నార్సింగి సర్వీస్ రోడ్డుపైకి భారీగా నీరు చేరడంతో గండిపేట్ ఉస్మాన్ సాగర్ చెరువు నీరు రోడ్డుపై నుంచి వెళుతున్నాయి వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంది. నార్సింగి పోలీసులు సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగనీయకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసుకొని వాహనాల రాకపోకలకు గైడెన్స్ చేస్తున్నరు. మరోవైపు గండిపేట్ జలాశయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించారు ముసి పక్కన నిర్మిస్తున్న ఓ భారీ నిర్మాణంలోకి వరద నీరు చేరుకుంది.

## ఈ నెల 30 నుంచి యువ తెలంగాణ కబడ్డి ఛాంపియన్ షిప్

హైదరాబాద్

తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో... ప్రతిష్టాత్మక యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్షిప్ కు హైదరాబాద్ వేదిక కానుంది. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 3 వరకు హైదరాబాద్లోని ఎల్బి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తుంది. ఈ గ్రాండ్ టోర్నమెంట్లో తెలంగాణ నుండి ఎనిమిది ప్రతిభావంతులైన జట్లు పాల్గొంటున్నాయని... భారత దేశ కబడ్డీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కసాని విరేష్ ముదీరాజ్ తెలిపారు. సాంప్రదాయ కబడ్డీ క్రీడల ద్వారా రాష్ట్ర యువత యొక్క ఆత్మ, బలం, శక్తిని ప్రదర్శిస్తాయని వెల్లడించారు. ఛాంపియన్షిప్ ప్రారంభ వేడుకకు... ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర క్రిడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి తో పాటు... అనేక మంది విశిష్ట అతిథులు, క్రీడా అధికారులు, ప్రముఖులు హాజరు అవుతారని పేర్కొన్నారు. తెలంగాణ అన్ని జిల్లాల నుంచి మొత్తం 560 మంది ఆటగాళ్ళు హాజరు కాగా... అందులో 239 మంది ఆటగాళ్ళు షార్టిస్ట్ ఎంపిక చేయబడ్డారని తెలిపారు.

## విద్యుత్ తీగల్ తగిలి భవన నిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలు

కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధి,సూరారం కాలనీ వెళ్లే దారిలో కరెంట్ వైర్లకు ఆనుకుని భవన నిర్మాణం జరగుతోంది. భవనం కు అనుకుని ఉన్న విద్యుత్ తీగలు తగిలి కార్మికుడు కింద పడ్డాడు. భవన నిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. జీహెచ్ఎంసీ(టౌన్ ప్లానింగ్)అధికారుల పర్యవేక్షణ లోపం తో ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపణ.

## విశాఖ పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 68వ రోజు ప్రజాదర్బార్

సమస్యలు విన్నవించేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు

ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్

విజ్ఞప్తులు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ

విశాఖపట్నం :

వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ నగరానికి వచ్చిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం విశాఖ పార్టీ కార్యాలయంలో 68వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్..వారి వినతులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

వాడబలిజ మత్స్యకారులకు ఆసరాగా నిలవండి

ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలోని వాడబలిజ మత్స్యకారులమైన తాము అరకొర సంపాదనతో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నామని.. తమకు బోట్లు, వలలు అందించడంతో పాటు మా ప్రాంతాల్లో పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్ర వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

### నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు పరచాలి

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

గుంటూరుగుంటూరు జిల్లా, పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జూలై ? 2025 నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం,నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఈ సమావేశంలో గుంటూరు జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపారు. దర్యాప్తు, నేర నియంత్రణ చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నాన్ బెయిలబుల్ వారంట్లు అమలు..మాదక ద్రవ్యాల నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు.మిస్సింగ్ కేసులు.తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన నేరాలు..హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేసి, ఛార్జీషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. కొత్త నేర చట్టాల అమలు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన/ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు. వైట్ కాలర్ ర్ నేరాలు

మోసం, అధికార దుర్వినియోగం వంటి తెలుపు కాలర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..మాదక ద్రవ్యాల నేరాలుగంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై పిట్ ఎన్డీపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి.. ఈ కేసుల్లో పెండింగ్లో ఉన్న అరెస్టులను పూర్తి చేయాలి.నిందితులపై నిరంతర నిఘా పెట్టి, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి అని తెలిపారు....

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు

పరిగి

పట్టు పడితే వదలం...నీళ్ళు వచ్చే దాకా ఊరుకోం...పరిగి షాద్నగర్ ప్రాంతాలకు నీరందించి తీరుతామని అన్నారు వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి కొందుర్గు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించతలపెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును గత పాలకులు డిజైన్,పేర్లు,ఊర్లు మార్చారని రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాంత రైతుల పొట్టకొట్టి తమ ప్రాంతానికి తరలించుకుపోయారని ఎద్దేవా చేశారు. సాగునీరు రాకుండా ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలకు బీఆరెస్ నాయకులు చేసిన అన్యాయాన్ని ఈ నెల 30 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తామని స్పష్టం చేశారు.నీళ్లు నిధులు నియామకాల సాధన కోసం తెలంగాణ ఏర్పాటు చేసుకుంటే గత పాలకులు కేవలం అధికారమే లక్ష్యంగా పని చేశారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు.ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి అధికారులు, నిష్ణాతులైన ఇంజనీర్ల సూచనలతో రిజర్వాయిర్ కట్టి ఖచ్చితంగా ఈ ప్రాంతానికి సాగు నీరు అందించేలా కృషి చేస్తామని అన్నారు. గత బీఆరెస్ నాయకుల్లా సొంత డిజైన్లతో కాళేశ్వరం కట్టి కూళేశ్వరం చేయబోమని ఎద్దేవా చేశారు.

## మూసికి పోటెత్తిన వరద జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

రంగారెడ్డినగరానికి మంచినీరు అందించే జంట జలాశయాల గేట్లు ఎత్తివేసారు. దాంతో మూసికి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు, 5 ఫిట్లు, హిమాయత్ సాగర్ రెండు గేట్లు 3 ఫీట్లు మరియు 1గేటు ఒక ఫీట్ల మేరకు ఎత్తివేసారు. ఉస్మాన్ సాగర్ ఇన్ఫ్లో 1100 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 4096 నీటి వరుదను మూసి లోకి జల మండలి అధికారులు వదిలాడు. హిమాయత్ సాగర్ ఇన్ఫ్లో600 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 2300, క్యూసెక్కులు.

# భాగ్యనగరానికి బీచ్...

హైదరాబాద్, ఆగస్టు 29,

పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన చారిత్రక కట్టడాలు, సంస్కృతికి హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. అయితే, సముద్ర తీరం లేకపోవడంతో బీచ్ అనుభూతిని పొందాలంటే నగరవాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై ఆ అవసరం లేదు. ముత్యాల నగరానికి త్వరలో కృ త్రిమ బీచ్ అందాలు తోడవ్వబోతున్నాయి.ఈ కృత్రిమ బీచ్ను నిజమైన బీచ్కు ఏమాత్రం తగ్గకుండా రూపొందించనున్నారు. ఇక్కడ సందర్శకుల కోసం అనేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయబోతున్నా రు. జల విలాసాలు... ఈ ప్రాజెక్టులో ము ఖ్యంగా ఆకట్టుకునే అంశం నీటిపై తేలియాడే విల్లాలు. వీటితో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు కూడా ఏర్పాటు చేస్తారు. సాహస క్రీడలు... థ్రిల్ కోరుకునే వారి కోసం బంగీ జంపింగ్, స్కేటింగ్, సెయిలింగ్ వంటి సాహస క్రీడలు అందుబాటులో ఉ ంటాయి.వీటికి తోడు ప్రత్యేకంగా వింటర్ స్పోర్ట్స్ను కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ వినోదం... కుటుంబంతో కలిసి ఆనందించేందుకు వీలుగా పార్కులు, పిల్లల ఆట స్థలా లు, సైక్లింగ్ జోన్లు, జాగింగ్ ట్రాక్లు ఉంటా యి. అదనపు ఆకర్షణలు.. ఫుడ్ కోర్టులు, థియేటర్లు, అలంకార ఫౌంటెన్లు, వేవ్ పూల్స్ వంటి విశ్రాంతి స్థలాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. అన్ని రకాల సదుపాయాలతో ఇది కేవలం ఒక బీచ్గా కాకుండా, ఒక సంపూర్ణ వినోద కేంద్రంగా మారబోతోంది.ఔటర్ రింగ్ రోడ్కు సమీపంలో ఉండటంతో నగరంలో ఎక్కడి నుంచైనా సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయి తే హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.హైదరాబాద్లో మొట్టమొదటి అర్టిఫిషియల్ బీచ్ ఈ ఏడాది డిసెంబర్లో కొత్వాల్ గూడ వద్ద ప్రారంభం కానుంది. రూ.225 కోట్ల బడ్జెట్తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, సముద్ర తీర అనుభవాన్ని అందించే మానవ నిర్మిత సరస్సు. ఇక్కడ అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాస్, వేవ్ పూల్స్ వంటి సౌకర్యాలతో నగరవాసులకు వారాంతపు వినోదాన్ని అందించనుంది.సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ అర్టిఫిషియల్ బీచ్, సముద్ర తీరాన్ని పోలిన అనుభవాన్ని అందించేలా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ ప్రాజెక్ట్పై ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎస్టీడీసీ) ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ను రాష్ట్ర టూరిజం రంగంలో కీలకమైన అడుగుగా చెబుతున్నారు. ఈ అర్టిఫిషియల్ బీచ్ కేవలం ఇసుక , నీటితో మాత్రమే పరిమితం కాదు. ఇందులో ఫ్లోటింగ్ విల్లాస్, స్టార్-కేటగిరీ హోటళ్లు, వేవ్ పూల్స్, ఫుడ్ కోర్టులు, థియేట్రికల్ వేదికలు, డెకరేటివ్ ఫౌంటైన్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాక్లు, స్కేటింగ్, బంజీ జంపింగ్, సెయిలింగ్, సిమ్యులేటెడ్ వింటర్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ సౌకర్యాలు కుటుంబాలకు ఒక రోజంతా ఆనందించే అనుభవాన్ని అందించేలా సిద్ధం చేస్తారు. తెలంగాణలో టూరిజం రూ. 15,000 కోట్ల స్థాయిలో ఉంది. ఈ అర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్ట్ హైదరాబాద్ను గ్లోబల్ టూరిజం మ్యాప్లో ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ నగరవాసులకు నగరం వెలుపల ప్రయాణం చేయకుండానే వారాంత వినోదాన్ని అందించడంతో పాటు, హైదరాబాద్ను ఒక డైనమిక్ అర్బన్ రిట్రీట్గా రూపొందించనుంది.

# సీఎస్ ఆర్ పేరుతోనూ.. ఆక్రమణలు...

హైదరాబాద్, ఆగస్టు 29,

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ముసుగులో వందల కోట్ల విలువైన ప్రభుత్వ చెరువును అక్రమంగా మిం గేసి, తమ ప్రైవేట్ వెంచర్కు అందంగా మా ర్చేసుకుంది ప్రణీత్ ప్రణవ్ రియల్ ఎస్టేట్ సంస్థ. గాగిలాపూర్ గ్రామ పరిధిలోని చారిత్రక ఉస్మాన్కుంట చెరు వు ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా నామకరణం చేయబడి, ఆ సంస్థ నిర్మిస్తున్న విల్లాల సముదాయానికి ప్రత్యేక ఆస్తిగా ప్రచా రం అవుతోంది. అధికారుల అండదండలతో జ రుగుతున్న ఈ అక్రమంపై స్థానికంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.చెరువు అభివృద్ధి పేరుతో ప్రభు త్వం నుంచి అనుమతులు పొందిన ప్రణీత్ ప్రణవ్, దానిని తమ సొంత ఆస్తి గా మార్చేసుకుంది. చెరువు కట్ట ఎత్తు పెం చడం, చుట్టూ గ్రీనరీ, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు వంటి పనులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, ఈ సంస్థకు చెరువుపై ఎటువంటి లీగల్ రైట్స్ లేవని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ, ప్రణీత్ ప్రణవ్ సంస్థ తమ విల్లాలను విక్రయించే క్రమంలో, ఈ చెరువు తమ ప్రాజెక్ట్లో అంతర్భాగమని, కేవలం తమ కొనుగోలుదారు లకు మాత్రమే దీనిపై ప్రత్యేక హక్కులు ఉంటాయని బహిరంగంగా ప్రచారం చేస్తోం ది. ఇది నిబంధనలకు విరుద్ధం.ఒకప్పుడు స్థానికులందరికీ అందుబాటు లో ఉన్న ఉస్మాన్కుంట చెరువు, ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా మారి, కేవలం ప్రణీత్ ప్రణవ్ విల్లాల నివాసితులకు మాత్రమే పరిమితం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువును అభివృద్ధి చేయడం మంచిదే అయినా, దానిని ప్రైవేట్ ఆస్తిగా మార్చి స్థానికులకు దూరం చేయడం అన్యాయమని వారు మం డిపడుతున్నారు. ఇది కేవలం తమ ప్రాజెక్ట్ విల్లాలను విక్రయించుకునేందుకు ఆ సంస్థ పన్నుతున్న పన్నాగం అని ఆవేదన చెందుతున్నారు.వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా, అధికార యం త్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణీ త్ ప్రణవ్ సంస్థ మామూళ్ల మత్తులో అధికారులను ముంచెత్తుతోందని, అందుకే ప్రభు త్వ భూములు ప్రైవేట్ పరం అవుతున్నాయ ని ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై ప్ర భుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, చెరువు ను కాపాడాలని, దోషులపై కఠిన చర్యలు తీ సుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 201పి నుంచి 212పి వరకు విస్తరించి ఉన్న సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో 'వెంకట ప్రణీత్ డెవలపర్స్'.. 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్' పేరిట విల్లాల సముదాయాన్ని నిర్మిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్ మధ్యలోనే 8 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో మహమ్మద్ ఉస్మాన్కుంట చెరువు ఉంది. తమ విల్లాల అమ్మకాలను పెంచుకునేందుకు, కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు ప్రణీత్ ప్రణవ్ సంస్థ సీఎస్ఆర పథకాన్ని ఒక పాచికగా వాడుకుంది.రెవెన్యూ రికార్డుల ప్రకారం.. ఉస్మాన్కుంట చెరువు భూమి వివిధ వ్యక్తుల పేరుపైన పట్టా భూమిగా నమోదై ఉంది. నీరు లేని సమయంలో మాత్రమే పట్టాదారులకు సాగు చేసుకునే హక్కు ఉంటుంది తప్ప, మిగిలిన సమయంలో వారికి ఎటువంటి హక్కులు ఉండవు. అయితే ప్రణీత్ ప్రణవ్ సంస్థ సర్వే నంబర్లు 201, 22, 23, 204, 205తో పాటు ఫీడర్ ఛానల్, సర్ఫేస్ ఛానల్, బఫర్ జోన్ ప్రాంతాలను కలుపుకొని మొత్తం 9 ఎకరాల 32 గుంటల చెరువు స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

## మహిళలకు సురక్షిత ప్రాంతంగా విశాఖ

విశాఖపట్నం

దేశంలోని మహిళలకు అత్యంత సురక్షిత ప్రాంతంగా విశా ఖ నిలవ డంపై...సీపీ శంకబ్రత బాగ్చి హర్షం వ్యక్తం చేశారు. సీసీ కెమెరా లతో నిరంతర పర్యవేక్షణ, పెట్రోలింగ్, డ్రోన్ కెమెరా వినియో గం వంటి అంశాలతో ఈ ర్యాంక్ సాధించి నట్లు తెలిపారు.మహిళ భద్రతకు నగరంలో అమలుచేస్తున్న కార్యక్ర మాలను వివరించారు. తాను సీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నగరవాసులతోపాటు మహిళలు, విద్యార్థినులు, సీని యర్ సిటిజన్లు ఎవరైనా పోలీస్ సహాయం కావాలంటే నేరుగా తనను సంప్రతించేందుకు వీలుగా పర్సనల్ నంబర్ను అందుబాటు లోకి ఉంచానన్నారు. ఎంతోమంది మహిళలు ఆత్మహత్యకు సిద్ధపడి తనకు ఫోన్చేస్తే వారిని సకాలంలో రక్షించగలిగామన్నారు. నగరంలో మహిళల భద్రత కోసం టూ వీలర్స్, ఫోర్ వీలర్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. నగరానికి వచ్చే టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాని చెప్పా రు. తాము తీసుకుంటున్న చర్యల తోపాటు నగరవాసుల సహకారం తోనే విశాఖ నగరానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కిందన్నారు.

## ఆర్టీసీ బస్సు దగ్ధం పరిశీలించిన మంత్రి మండిపల్లి

విశాఖపట్నం

విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం ప్రమాద సమాచారం తెలుసుకున్న రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కూర్మన్నపాలెం నుంచి విజయ నగరం వెళ్తున్న బస్సులో ఆకస్మికం గా మంటలు చెలరేగి ఘటన చోటు చేసుకుంది.అప్రమత్తమైన డ్రైవర్, ప్రయాణికులకు ప్రమాదం తప్పిన ప్రమాదం.ఘటనా స్థలంలో అధికా రులు, పోలీసుల నుంచి పూర్తి వివరాలు సేకరించిన మంత్రి, ప్రమా దంపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశా రు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావుతో ఫోన్లో మాట్లాడి పరిస్థితి ని సమీక్షించారు.ఎటువంటి ఘటన లు పునరావృత్తం కాకుండా చూసు కోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## స్మశాన వాటికలో రిజర్వేషన్

కడప

ట్రైన్స్, బస్సులు, ఇలా అనేక విషయాల్లో రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.. మనం ముందుగా వాటిని రిజర్వేషన్ చేసుకుంటూ ఉంటాం. కానీ కడప రిమ్స్ సమీపంలోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్స్ లో ... రిజర్వేషన్ బోర్డ్స్ నూతనముగా వెలిశాయి. మరణానంతరం తమ వారి కోసం ఇలా ముందుగా రిజర్వ్ చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఏది ఏమైనా ఈ వెరైటీ కాన్సెప్ట్ డిఫరెంట్ గా ఉందని పలువురు వాపోతున్నారు.

## ఖిలా వరంగల్ తహశీల్దార్ ఇళ్లపై ఏసీబీ దాడులు

### ఏకకాలంలో హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో తనిఖీలు

వరంగల్

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ తహశిల్దార్ బండి నాగేశ్వరరావు ఇళ్లపై ఏసీబీ దాడులు చేసింది. హన్మకొండలోని చైతన్యపురి, అయన స్వస్థలం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఇళ్లపై ఏకకాలంలో ఏసీబీ బృందాలు దాడులు నిర్వహించాయి. శుక్రవారం తెల్లవారుజామున సోదాలు ప్రారంభం అయ్యాయి. ఖిలా వరంగల్ తహశీల్దార్ కార్యాయలంలో సోదాలు సాయంత్రం వరకు కొనసాగాయి. దాడులో భాగంగా అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. బండి నాగేశ్వరరావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా ఏళ్లనుంచి పనిచేస్తున్నారు. అయన పై ఏసీబీ దాడి జరగడం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. బండి నాగేశ్వరరావు ఇంతకుముందు హసన్ పర్తి, కాజీపేట తహశీల్దార్ గా పని చేసారు. దాడులకు సంబంధించి పూర్తి విరాలు తెలియాల్సి వుంది

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మినిస్టర్

తిరుమల

తిరుమల శ్రీవారిని తెలంగాణ మంత్రి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు .ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు .దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేయగా పండితులు ఆశీర్వచనాలు అందజేశారు

# వరంగల్ అభివృద్ధికి 5 వేల కోట్లు

వరంగల్ ఆగస్టు 29,

గ్రేటర్ వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ.5 వేల కోట్లను కేటాయించినట్లు వరంగల్ జిల్లా ఇన్చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తెలియజేశారు. వీటిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.4100 కేటాయించినట్లు తెలిపారు. త్వరలో వీటి పనులు ప్రారంభిస్తామన్నారు. వరంగల్ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన మంత్రి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే వరంగల్ ప్రజల చిరకాల కోరికగా ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కలను సాకారం చేయబోతున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా రూ. 4,100 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మొత్తం రూ. 5 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

వరంగల్ వాసుల చిరకాల కల అయిన మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణం త్వరలో సాకారం కానుందని మంత్రి తెలిపారు. విమానాశ్రయ భూసేకరణ కోసం ఇప్పటికే రూ.205 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే.. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, కొత్త బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, నర్సంపేటలోని మెడికల్ కాలేజీ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. భద్రకాళి ఆలయ మాడవీధులు, రాజగోపురాలు, చెరువు ఆధునీకరణ పనులతో పాటు, మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడానికి వివిధ చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి 16 వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.మహిళా సాధికారతలో భాగంగా.. బ్యాంక్ లింకేజ్ కింద 7,933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రూ. 475 కోట్ల రుణాలు మంజూరు చేయడం వరంగల్ జిల్లాకు గర్వకారణమని మంత్రి అన్నారు. ఈ విషయంలో జిల్లాకు అవార్డులు రావడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. జిల్లాలో 5 వేల ఎకరాల్లో పామ్ ఆయిల్ తోటలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ఏడాది 31 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఇక దీంతో పాటు.. మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. దీని ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని.. ఎప్పుడూ లేని విధంగా తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగిందన్నారు. వీటితో పాటు.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉప పథకం అయిన మహిళలకు ఆర్థిక భరోసా కింద నెలకు రూ.2,500 అందించనున్నారు. దీనిని కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

# దారి మళ్లుతున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్స్

నల్గొండ, ఆగస్టు 29,

ఆపదలో ఉన్నప్పుడు.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఆసుపత్రుల పాలైనవారు.. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రభుత్వ సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దరఖాస్తులను పరిశీలించి.. వైద్య ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా అంచనావేసి.. ప్రభుత్వం తన తరఫున ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటుంది. అయితే ఎంతో గొప్ప లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో కొందరు పందికొక్కులు ప్రవేశించారు. ఫలితంగా ఈ పథకం లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను సొంతానికి వాడుకొని.. లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో సీఎం అఫ్ చెక్కుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణాన్ని సిసిఎస్ పోలీసులు చేదించారు. చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కోదాడ పట్టణ పరిధిలో పలువురికి 44 చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను ఈ ముఠా విత్ డ్రా చేసింది.మరో ఆరు చెక్కులను డ్రా చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏకంగా తొమ్మిది లక్షల నగదు.. 6 స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.కోదాడ పట్టణంలో పలువురు రాజకీయ నాయకులు ఈ చెక్కులను కాజేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సీఎంఆర్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను తమకు అనుకూలంగా వీరు మార్చేసేవారు. ఆ తర్వాత ఆ డబ్బులను వేరే ఖాతాలోకి మళ్లించేవారు. కొంతకాలంగా ఈ ముఠా ఈ దంతాను దర్జాగా కొనసాగిస్తుంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజా ప్రతినిధి కార్యాలయానికి రావడమే ఆలస్యం.. ఆ చెక్కులను పంపిణీ చేస్తామని మీరు తీసుకుంటారు. ఆ తర్వాత ఆ చెక్కులను దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని కాదని.. అతడి ఇంటి పేరుకు దగ్గరగా ఉండే వ్యక్తుల ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతా నెంబర్ పూర్తిగా మార్చేసి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. తమ ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ డబ్బులు విత్ డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. ఇటీవల ఓ లబ్ధిదారుడికి చెక్కు మంజూరైన.. అతడికి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అతడు పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# నిద్రమత్తులో పీసీబీ....

మెదక్, ఆగస్టు 29

పరిశ్రమ నుండి వెలువడే ధూళి, బూడిద గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. నిబంధనల మేరకు ప రిశ్రమలు ఎలాంటి కాలుష్యాన్ని వెదజల్లకుం డా చర్యలు చేపట్టాలి. కానీ ఇక్కడ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీం తో పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిగా కా లుష్యాన్ని వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.గుమ్మడిదల మం డలంలోని మంబాపూర్ గ్రామంలో తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి బూడిద ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారింది. వర్షం పడితే చాలు ఈ బూడిద నీటిలో కలిసిపోయి పంట పొలాలు నష్టపోతున్నామని గ్రామస్తులు, రైతులు వాపో తున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ధూళి, పొగల వల్ల పక్కనే ఉన్న పంట పొ లాలు నాశనం అవుతుండగా పశువులు కూ డా అనారోగ్యానికి గురవుతున్నాయి.చిన్నపాటి వర్షం కురిసినా పరిశ్రమ నుంచి వచ్చే రసాయన బూడిద వర్షపు నీటితో కలసి పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో వం టలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పటేల్ చెరువులోకి కూడా బూడిద కలిసిపోవడం వల్ల చెరువు నీటిని తాగే పశువులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నాయి.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రింబవళ్లు పరిశ్రమ నుంచి వచ్చే బూడిద కారణంగా ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములు, బట్టలు నల్లగా మారుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధులు దగ్గు, దమ్ము, ఊపిరితిత్తుల సమస్యలతో బా ధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు కాలుష్య నియంత్రణ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంబాపూర్లో ఉన్న తిరుమల పేపర్ పరిశ్రమ నుండి కాలుష్యభరితమైన బూడిద విపరీతంగా రావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ కనీసం తనఖీలు కూడా చేయడం లేదని వాపోయారు. పరిశ్రమ నుండి వెదజల్లే బూడిద వల్ల నీరు, పంటలు, పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇప్పటికైనా పరిశ్రమపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో శ్రీ మహాగణపతికి మహా నైవేద్యం

కరీంనగర్ ఆగస్టు 29

గణనాధుని పూజ వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు భాగంగా వేడుకగా ఏర్పాటు చేసినటువంటి మహా నైవేద్య మహోత్సవ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధునికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను చాలా గొప్పగా వేడుకగా, కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చేయడం ఒక గొప్ప సాంప్రదాయంగా వస్తున్నదని వారు గుర్తు చేశారు. స్వామివారిని అన్నివేళల్లో కొలిచిన వారికి అన్ని వేళల్లో శుభాలతో పాటు విజయాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెదలాలని ప్రేమ ఆప్యాయతలను పంచాలని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు సుమారు 120 రకాల నైవేద్యాలను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించారు. స్వామి వారికి ప్రీతికరమైనటువంటి మోదకాలు, ఉండ్రాళ్ళు, పాయసం, చక్కెర పొంగలి, పులిహోర, జిలేబి, బాదుషా, శనిగలు, గరిజెలు, మక్క గారెలు, పూరి, చపాతి, చకినాలు, అప్పాలు, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలు, చాక్లెట్లు తదితర ప్రసాదాలను స్వామి వారికి సమర్పించడం జరిగిందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్

తిరుమల

తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ దర్శించుకున్నారు కుటుంబ సమేతంగా ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు .ఈ మేరకు ఆమెకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందజేశారు.. దర్శనం అనంతరం ఆలయం వెలుపల ఐశ్వర్య రాజేష్ ను చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. ఆమెతో సెల్ఫీలు దిగారు..

## ఫైర్ సర్వీస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి అనిత

విశాఖపట్నం

విశాఖపట్నం హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ ను హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఆన్ లైన్ ఫైర్ ఎన్ఓసీ పోర్టల్ ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ ప్రజలు ప్రొవిజినల్, ఆక్యుపెన్సీ, రెన్యువల్ ఎన్ఓసీల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ ద్వారా తీసుకునే విధానం ప్రవేశపెట్టడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న మంచు మనోజ్

హైదరాబాద్

మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ ప్రసిద్ధిగాంచిన భారీ గణనాథుడిని మంచు మనోజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎల్మటి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ, “బాలాపూర్ గణనాథుడిని దర్శించుకోవడం నాకు ఒక వరంగా భావిస్తున్నాను” అని తెలిపారు.

అంతేకాకుండా మిరై సినిమా ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా ఆ సినిమా సక్సెస్ కావాలని చెప్పి ఆ గణనాథుడిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, వంగేటి అశ్విన్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, సిల్వేరి సాంబశివ, ఎస్.కె. ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ పై పవన్ కళ్యాణ్

విశాఖపట్నం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం రుషికొండ ప్యాలస్ ను పరిశీలించారు. అయన వెంట మంత్రి నాదేండ్ల మనోహర్ తదితరులున్నారు. పవన్ మాట్లాడుతూ రెండు బ్లాక్ లకి మాత్రమే 90 కోట్లు ఒకదానికి 70 కోట్లు ఒకదానికి ఖర్చు చేశారు. 7 బ్లాక్ లకి 4 మాత్రమే కట్టడం జరిగింది. 454 కోట్లతో 4 బ్లాక్ లు ఖర్చు చేశారు. గతంలో మమ్మల్ని రానివ్వలేదు... ఎన్నో అడ్డంకులు సృష్టించారు. గతంలో రిసార్ట్స్ ఉన్నప్పుడు సంవత్సరానికి 7 కోట్లు ఆదాయం ఉండేదని అన్నారు.

ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లు సంవత్సరానికి 15 లక్షలు అవుతుంది. మిగతా వాటికోసం ఇంకా మాట్లాడనవసరం లేదు. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగింది. లోపల పెచ్చులు ఉడిపోతున్నాయి కొన్ని చోట్ల లీకేజ్ అవుతుంది. ఆయన నివాసం ఉండడానికి కట్టారు. కానీ మనం దీనిని టూరిజం కింద ఎలా చేయాలన్నది ఆలోచిస్తున్నామని అన్నారు.

## చికితకు ఘన స్వాగతం పలుకుతాం:వాకాటి శ్రీహరి

హైదరాబాద్వరల్డ్ ఆర్చరీ యూత్ చాంపియన్ షిప్ లో తెలంగాణ క్రీడాకారిణి చికిత తానిపర్తి గోల్డ్ మెడల్ సాధించడం రాష్ట్రానికి గర్వకారణం అని క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన చికిత కెనడాలో జరిగిన అండర్ 21 మహిళల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిందని తెలిపారు. నేడు రాష్ట్రానికి రానున్న చికితను ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలుకుతామన్నారు. హాకీ మాంత్రికుడు , పద్మవిభూషణ్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవాలను హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో 3 రోజుల పాటు క్రీడా దినోత్సవాలను నిర్వహిస్తున్నామని , కానీ తెలంగాణా రాష్ట్రంలో 9 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా మహోత్సవాల్లో భాగంగా ఇటీవల క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులను , కోచ్ లను రేపు గచ్చిబౌలి లోని హాకీ స్టేడియంలో ఘనంగా సన్మానిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్బీ స్టేడియంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పులా మాల వేసిన మంత్రి , సాట్స్ ఎంప్లాయిస్ కు క్రీడా పోటీలను మంత్రి ప్రారంభించారు.

## బాసర గోదావరి నది తీరాన నీట మునిగిన లాడ్జీలను స్వయంగా ట్రాక్టర్ మీద వెళ్లి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల..

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదేశం



(భారత శక్తి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 :గత రెండు రోజుల నుండి జిల్లాలో పడుతున్న అతి భారీ వర్షాలకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల విస్తృతంగా పర్యటిస్తున్నారు.భైంసా సబ్ డివిజన్ పరిధిలోని బాసర నీట మునిగిన పలు ప్రాంతాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా బాసరలో గోదావరి నది తీరాన ఉన్న మూడు లాడ్జిల్లో ఇరుక్కున్న కుటుంబాలను, భక్తులను ఈరోజు జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా ట్రాక్టర్ పై వెళ్లి పరామర్శించారు. వరదల వల్ల ఇండ్లలో ఇరుక్కున్న కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తక్షణ సహాయంగా ఆహారం, మంచినీటిని అందించాలని ఆదేశించారు. గోదావరి నది వద్ద గంగా పుత్రులు గజ ఈతగాళ్ళు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సమయంలో సహాయం అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ పర్యవేక్షణలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ , ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)ఆగష్టు29:నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు.ప్రజలందరూ అభివృద్ధికి భాగస్వాములై అధికారులకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రూ.1 కోటి 50 లక్షల జీ. డబ్ల్యూ. ఎం. సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు.వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామంలో విజయలక్ష్మి కాలనీ నుంచి సాయి కృప కాలనీ వరకు సాయి కృప కాలనీ నుండి ఎస్సారెస్పీ కెనాల్ వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల జీ. డబ్ల్యూ. ఎం. సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన డివిజన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధికారులు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డిపురం గ్రామంలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు, డ్రైనేజీ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుంది. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకురావడానికి మీ అందరి సహకారం అవసరం. అంతటితో కాకుండా గ్రామ ప్రజల అభ్యర్థనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు అభివృద్ధికి భాగస్వాములై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటి ఎదుట మంచి రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ బీటీ రోడ్ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. అభివృద్ధి అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యరూపంలో కనబడాలి. అందుకే రూ. కోటి 50 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నాం. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచిస్తున్నాను. ప్రజల సమస్యలు పరిష్కరించడం, వృద్ధి సాధించడమే నా ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగిలాల్, ఎనుమాముల ఏ ఎం సి డైరెక్టర్ రైతు రాజు, హన్మకొండ మండల అధ్యక్షుడు మాదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, జవహర్ నాయక్ తో పాటు డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవహారిక భాషకు గొడుగు పట్టిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు..

**విశాఖలో జరిగిన గిడుగు 162వ జయంతి సందర్భంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**గిడుగు, గురుజాడ, కందుకూరిలను ఆధునిక తెలుగు కవిత్రయంగా వర్ణించిన మంత్రి దుర్గేష్**

**నవంబర్, డిసెంబర్ లలో నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామని ప్రకటన**

**తెలుగు భాష ఔన్నత్యాన్ని కూటమి ప్రభుత్వం కాపాడుతోందని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**తెలుగు భాషను కాపాడుకుందామని, విద్యార్థుల్లోని సృజనాత్మకతని వెలికితీసి ప్రాచీన ఔన్నత్యాన్ని నిలబెట్టుకుందామని పిలుపునిచ్చిన మంత్రి కందుల దుర్గేష్**

**గిడుగు రామమూర్తి పంతులు పురస్కారం పొందిన 14 మంది పురస్కార గ్రహీతలను అభినందించిన మంత్రి..**



తిరుపతి జిల్లా ప్రతినిధి/విశాఖపట్నం,ఆగస్టు 29(భారత శక్తి): వ్యవహారిక భాషకు గొడుగు పట్టిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి పంతులును స్మరించుకోవడం తనకు లభించిన అదృష్టమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో తెలుగు భాషాదినోత్సవం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసేందుకు ఎనలేని కృషి, విశిష్ట సేవలు అందించిన గిడుగు రామమూర్తిని మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. అదే విధంగా తెలుగు భాషా పురస్కార కమిటీ ఎంపిక చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు పురస్కారాల గ్రహీతలను మంత్రి దుర్గేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రతి అవార్డు గ్రహీతకు రూ.25,000 నగదు పురస్కారం, జ్ఞాపిక ను మంత్రి దుర్గేష్ తన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు పురస్కారం పొందిన 14 మంది అవార్డు గ్రహీతలకు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కళా, సాహిత్య రంగాల్లో వారు చేసిన కృషిని ప్రశంసించారు. మరిన్ని కాలాల పాటు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని తద్వారా తెలుగును ప్రోత్సహించాలని కోరారు. కళా, సాంస్కృతిక రంగానికి, భాషా వికాసానికి అవార్డు గ్రహీతలు చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడాలని కాంక్షించారు.ఆధునికంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత ముందుకు వెళ్లినప్పటికీ తెలుగు జాతి ఔన్నత్యాన్ని, భాష గొప్పతనాన్ని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళాకారులను, కళలను గౌరవించుకోవడాన్ని తాము పునరుద్ధరించామన్నారు. గతేడాది తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అనేక మంది లబ్ధప్రతిష్టులను, సాహితీవేత్తలను, కళాకారులను సత్కరించామని గుర్తుచేశారు. ఈ తరహా కార్యక్రమాలు వరుసగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో ఈ కార్యక్రమం మూలన పడిందని మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో కళలు, భాషా సంస్కృతికి ఎలాంటి ప్రాచుర్యం కల్పించని దుర్మార్గ ప్రభుత్వాన్ని చూశామన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషను కాపాడుకుందామని, విద్యార్థుల్లోని సృజనాత్మకతని వెలికితీసి ప్రాచీన ఔన్నత్యాన్ని నిలబెట్టుకుందామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చాలా మంది తెలుగు భాషకు దూరమవుతున్నారని దృష్టిలో ఉంచుకొని ఏ భాష అయితే ప్రజల భాషగా ఉంటుందో, ఏ భాష అయితే ప్రజలు వాడుక భాషగా ఉంటుందో అదే సజీవంగా ఉంటుందని చెబుతూ తెలుగును వ్యావహారిక భాషగా ప్రజల మధ్యకు తీసుకొచ్చిన గిడుగు రామమూర్తి పంతులును స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిడుగు రామమూర్తి పంతులు ప్రాతఃస్మరణీయులు అని కొనియాడారు.ఆధునిక కవిత్రయంగా పేరొందిన గిడుగు రామమూర్తి పంతులు శ్రీకాకుళంలో, గురుజాడ అప్పారావు విజయనగరంలో జన్మిస్తే మూడో వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు రాజమహేంద్రవరంలో పుట్టారని చెప్పడానికి గర్వపడుతున్నానన్నారు.వివిధ ప్రాంతాల నుండి ఈ కవిత్రయం తెలుగుభాషను నిలబెట్టేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. గిడుగు రామమూర్తి పంతులు మనవడు నాగేశ్వరరావు అన్న మాటలను ఉదహరిస్తూ గిడుగు రామమూర్తి పంతులు స్వస్థలం రాజమహేంద్రవరం అని, ఆయన అత్తారిల్లు నిడదవోలని తెలిపారు. అదే విధంగా రాజమహేంద్రవరంలో పుట్టిన తాను నిడదవోలు ఎమ్మెల్యేగా గెలిచానని చమత్కరించారు.ఇంగ్లీష్ భాషను పుస్తకాలు చదివి నేర్చుకున్నాను అని సవర భాషను మనుషులతో మాట్లాడి నేర్చుకున్నాను అన్న గిడుగు వ్యాఖ్యలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. పుస్తకాలు, అక్షరాల కంటే మానవత్వం గొప్పదని చెప్పిన వ్యక్తి గిడుగు అని అన్నారు.లిపి లేని సవర భాషను ప్రజా జీవితంలోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గిడుగు అని పేర్కొన్నారు. గిడుగు అందించిన అక్షర జ్ఞానం నేటికీ పాఠ్యపుస్తకాల్లో, వాడుకలో ఉందని తెలిపారు. అదే విధంగా దేశభాషలందరూ తెలుగు లెస్స అని పలికిన శ్రీకృష్ణదేవరాయ వ్యాఖ్యలను మంత్రి దుర్గేష్ చదివి వినిపించారు. పటిక బెల్లమంతటి తెలుగు భాష తీపిని వివరించారు.ప్రస్తుత కాలంలో ఆంగ్ల భాష అవసరమని తెలుపుతూ మాతృభాషలో అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రాథమిక విద్యాబోధన కచ్చితంగా మాతృభాషలోనే ఉండాలన్న మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.తెలుగు భాష గొప్పతనాన్ని ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు నేర్పించగలిగితే, ఒంటపట్టిస్తే మనోవికాసం జరుగుతుందన్నారు. తెలుగులోనే మనం విషయాన్ని ఆకలింపు చేసుకోగలుగుతామన్నారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకోవాలంటే పరభాష ఇంగ్లీష్ ను నేర్చుకోవాల్సి ఉంటుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాస్త్రీయ ప్రయోగాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వ్యక్తిగా గిడుగు రామమూర్తి పంతులు చరిత్రపుటల్లో నిలిచారని తెలిపారు.రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన పద్యనాటకానికి అగ్రతాంబూలమిచ్చేలా నవంబర్, డిసెంబర్ లలో నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని, అదే విధంగా క్యాలెండర్ ను అనుసరించి నంది అవార్డులను ప్రదానం చేసే కార్యక్రమం చేపడతామన్నారు.

అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం కాగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి మంత్రి దుర్గేష్ పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వేదికపై చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులుపై రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన 'తెలుగు వెలుగు' పుస్తకాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు మల్లిఖార్జున రావును మంత్రి దుర్గేష్ అభినందించారు.

పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతిని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వ్యవహారిక భాషకు, సవర లిపికి గిడుగు రామమూర్తి పంతులు తీవ్ర కృషి చేశారన్నారు. స్వంత డబ్బులతో ఉపాధ్యాయులకు జీతమిచ్చేవారని గుర్తుచేశారు. తెలుగు భాషకు గిడుగు చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా నాటి మద్రాసు ప్రభుత్వం రావు బహుదూర్ బిరుదునిచ్చారని పేర్కొన్నారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత తెలుగు భారతదేశంలో 4వ పెద్దభాషని, 9.5 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ప్రపంచంలో 16వ స్థానంలో ఉందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తెలుగును వినియోగించాలన్న ఉద్దేశంతో ఇటీవలే అధికార భాషా సంఘానికి మండలి వెంకట కృష్ణారావు పేరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టారని పేర్కొన్నారు. తెలుగుకు విస్తృత ప్రచారం కల్పించాలని అందరూ తెలుగులోనే మాట్లాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గురించి ఈ తరానికి తెలియకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రతి తెలుగువారు తెలుసుకోవాల్సిన కథ గిడుగుది అన్నారు.1920లో తెలుగులో వ్రాయగలిగే, చదవగలిగే వారు 20 శాతం మాత్రమే అన్నారు. నాడు గ్రాంథిక భాషలో తెలుగు ఉండటం వల్ల ఎక్కువ మంది చదవలేకపోయారని ఈ క్రమంలో వ్యావహారిక భాషోద్యమాన్ని తెచ్చి తెలుగును వాడుకలోకి తీసుకువచ్చిన మహావ్యక్తి గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని వివరించారు.

అవనిగడ్డ శాసనసభ్యులు, తెలుగు భాషా పురస్కార కమిటీ సభ్యులు మండలి బుద్ధప్రసాద్మా మా ట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో జన్మించిన మహోన్నత వ్యక్తి గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని ఆయన ప్రస్థానాన్ని వివరించారు. ఈ సందర్భంగా వ్యావహారిక భాష ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన వారు ఎక్కువగా ఉత్తరాంధ్రలో జన్మించారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు,అవమానాలు ఎదుర్కొని వాడుక భాషకు పట్టం కట్టారని తెలిపారు. నాడు వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు పితామహుడైతే నేడు జన వ్యవహారిక భాషకు మనమంతా పితామహులం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు పదాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరం ప్రతినబూనుదామన్నారు. జనవ్యవహారిక భాషోద్యమానికి నేటి నుండి నాందివలుకుదామని నినదించారు.రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, కమిటీ సభ్యులు మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వి, సృజనాత్మకత మరియు జానపద కళల అకాడమీ ఛైర్మన్ గంగులయ్య, రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి, కమిటీ కన్వీనర్ ఆర్. మల్లికార్జున రావు, గిడుగు రామమూర్తి పంతులు మనవడు నాగేశ్వరరావు, అవార్డు గ్రహీతలు, సాహితీవేత్తలు, తెలుగు భాషాభిమానులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాము జిల్లా కలెక్టర్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,(భారత శక్తి)నిర్మల్ జిల్లా భైంసా శుక్రవారం 29 :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి సి. హరికిరణ్‌తో కలిసి భైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.అనంతరం భైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్



అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## పోరంకి గవర్నమెంట్ హై స్కూల్ నందు నేషనల్ స్పోర్ట్స్ డే

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 29:

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మైభారత్ మేరా యవభారత్ ఆధ్వర్యంలో భారత్ హాకీ మాంత్రికుడు గొల్డ్ మెడలిస్ట్ ప్లేయర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమం ను కృష్ణాజిల్లా జిల్లా పోరంకి గవర్నమెంట్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిరిగిరి మధుసూదన్ రావు కిలారు అప్పారావు నేషనల్ క్యారం ప్లేయర్స్ సన్మాన అతిథులుగా పాల్గొన్నారు నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థినిలు అందరికీ లెమన్ అండ్ స్పూన్ గేమ్ మరియు థగ్ ఆఫ్ వార్ అబ్బాయిలకు కబాడీ పోటీలను చేపట్టడం జరిగింది.

## కాపు కుటుంబం పై రాళ్ళ డాడీ జరిపిన నిండుతులను అరెస్ట్ చేయాలి : రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షులు చందు జనార్ధన్

ఎలూరు, భారత శక్తి ప్రతినిధి,ఆగష్టు 29: కైకలూరు కాపు కుటుంబం పై డాడీ జరిపిన నిండుతులను వెంటనే అరెస్ట్ చేయాలనీ రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఎలూరు డి యస్ పి శ్రవణ్ కుమార్ ను కలసిన జేఏసీ ప్రతినిధి బృందం ఏలూరు నుండి



కైకలూర్ మార్గమధ్యం లో ఏ వీ శ్రీనివాస్ తనయుడు వెంకట రాజేష్ పై జరిగిన రాళ్ల డాడీ పై సమగ్ర విచారణ జరిపించి నేరస్థులను అరెస్ట్ చేయాలనీడి ఎస్ పి శ్రవణ్ కుమార్ ను కోరారు.జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ వెంట జేఏసీ నాయకులు ఆకుల శ్రీనివాస్, మార్కండేయలు,రాజనాల రామ్ మోహన రావు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు: పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి, (భారత శక్తి ) ఆగష్టు 29:

పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సొసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి..

ఖమ్మం ప్రతినిధి, (భారత శక్తి ) ఆగష్టు 29:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

స్థానిక సర్దార్ పటేట్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని





నిర్వహించారు. సర్దార్ పటేట్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు.

యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం, అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటోలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు.

ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేట్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి..





ఖమ్మం ప్రతినిధి, (భారత శక్తి ) ఆగష్టు 29:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

స్థానిక సర్దార్ పటేట్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేట్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు.

యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం, అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటోలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు.

ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేట్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలిప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి

ఖమ్మం ప్రతినిధి,(భారత శక్తి ), ఆగష్టు 29:


విద్యార్థులు, యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. శుక్రవారం కళాశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...2012లో భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్ భారతీయ క్రీడలకు చేసిన సేవలను గుర్తించి ఆయన పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణస్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడం, వారిని ప్రోత్సహించడం, వారిలో అవగాహన పెంచడం, మెరుగైన సౌకర్యాలు కల్పించడం, క్రీడా సంస్కృతిని నిర్మించడం, సామాన్య ప్రజానీకంలో క్రీడలపై అవగాహన పెంచడం జాతీయ క్రీడా దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరినీ క్రీడల్లో నిమగ్నం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన భారత దేశాన్ని నిర్మించవచ్చు అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని,కళాశాలకు విశాలమైన క్రీడా మైదానం ఉన్నదని విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ అధ్యాపకులు%డ%అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ ఎస్.నారాయణస్వామి, ఎన్.వెంకన్న ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరందు మంద

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (భారత శక్తి) :

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లలో




పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరందు మంద అన్నారు. శుక్రవారం సాయంత్రం పలు జిల్లాల అదనపు కలెక్టర్లతో ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రణాళిక పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుకోవాలని తెలిపారు. ఇక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అధికారులంతా స్థానిక సంస్థల ఎన్నికల పకడ్బందీ ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన సామాగ్రి మొత్తం సరిపడినంత సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ..

వేములవాడ,ఆగస్టు 29 (భారతశక్తి): వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆలయ ఈవో రాధాబాయి స్వయంగా పర్యవేక్షించారు. ఓపెన్ స్లాబ్, కళ్యాణ కట్ట, ప్రధాన ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను సమీక్షిస్తూ, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అలాగే ఆలయ అర్చకులు, వేద పండితులు,ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, చంద్రగిరి శరత్ కుమార్, తమ్మల వెంకన్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రత నిర్వహణ కోసం ఎస్పీఎఫ్ ఎస్ఐ మహేందర్,ఆలయ ఉద్యోగులు సైతం పాల్గొనిప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా భక్తులకు మరింత సౌకర్యం కలిగించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్



రెడ్డి, ఏఈఓ జి. శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్డి సంతోష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ నూగురి నరేందర్ పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అది..

వేములవాడ, ఆగస్టు 29 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలోని బతుకమ్మ తెప్ప వద్ద శుక్రవారం ములవాగులో



గంగమ్మ తల్లికి రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గంగమ్మ తల్లికి చీర, కుంకుమ, పసుపుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధి చెందాలని,అన్నదాతల ఇంట సిరులు పండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నాట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా మ్యాదరం హరికృష్ణ..


వేములవాడ,ఆగస్టు 29 (భారత శక్తి) : వేములవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు),గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న మ్యాదరం హరికృష్ణ రాష్ట్ర స్థాయిలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు



ఎంపికయ్యారు. హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజీ మాట్లాడుతూ హరికృష్ణ కృషి, అంకితభావం ఫలితంగానే ఈ అవార్డు లభించిందని అన్నారు. విద్యార్థులను మరింత ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు హరికృష్ణ పొందడం తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ,పి.సత్యనారాయణ,వి. బాలరాజు, యాదగిరి, ఎన్. జయంత్, టి.బాబు రాజ్, టి. మాధవి, కె. రాధిక, ఎ. సరళ, కె. సుచరిత, జె.రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు..

వేములవాడ, ఆగస్టు 29 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలో విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్, పోలీస్ అధికారులతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు ఎరువుల దుకాణాల్లో యూరియా,కంప్లెక్స్ ఎరువుల బస్తాలు,గోదాముల్లో



నిల్వలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.అనిల్ కుమార్ మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ఎఫ్ సిఓ 1985 చట్టం ప్రకారం ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లు సక్రమంగా వ్రాయడంతో పాటు రైతుకు రసీదు ఇవ్వాలని తెలిపారు.అక్రమ నిల్వలు ఉంచడం లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, ఎస్. వెంకట్ రెడ్డి ఎఒ, హెడ్ కానిస్టేబుల్ కె. శ్రీనివాస్, సంపత్, కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్యామ్ సుందర్ కు పీహెచ్ డీ

సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 29:

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంచి శ్యామ్ సుందర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్, థియాజోలిడినియోన్స్ యొక్క సంశ్లేషణ, లక్షణం, థియాజోలిడినియోన్ భాగం యొక్క జీవసంబంధమైన, డాకింగ్



అధ్యయనాలపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. పర్యావరణ అనుకూల రసాయన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం.. రెండింటిలోనూ ఈ అధ్యయనం ద్వారా గణనీయమైన కృషి చేశారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. తేలికపాటి, గది ఉష్ణోగ్రత పరిస్థితులలో పునర్వినియోగపరచదగిన సిలికా మద్దతు గల ఫాస్ఫోమోలిబ్డిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి డాక్టర్ శ్యామ్ సుందర్ బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్ ను సంశ్లేషణ చేయడానికి సమర్థవంతమైన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. ఈ వినూత్న ప్రక్రియ సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్య సమయాలు, అధిక దిగుబడి, పర్యావరణ అనుకూల ప్రయోజనాలను అందిస్తోందన్నారు.ఈ అధ్యయనం తరువాతి దశలో, డాక్టర్ శ్యాం నూతన థియాజోలిడిన్-2,4-డయాన్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. వాటిలో చాలా గ్రామ్-పాజిటివ్ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ చర్యను చూపించాయని, తదుపరి తరం యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ల అభివృద్ధికి కొత్త అవకాశాలను ఇస్తున్నాయని వివరించారు.ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు

సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 29:సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు.జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ- అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారం సరైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన నికిత్ జారిన్, పూర్ణ వంటి విజయవంతమైన క్రీడాకారులను ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పెద్ద హోదాలో ఉన్న చాలా మంది ప్రభుత్వ పాఠశాలల నుండే చదివారని గుర్తుచేశారు.గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సూచనల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తోంది అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి ఐదు క్రీడలను జిల్లాలో మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ



పూర్తవుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ- నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు . క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు %-% అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చారు. కేల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ గారి సహకారంతో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ - చంద్రశేఖర్,బాక్సింగ్ అసిస్టెంట్- హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్-కృష్ణ, మచ్చేందర్, ఖో-ఖో-హరికృష్ణ, హాకీ -రాహుల్, సాయి కుమార్, టేక్వాండో-వాసు, కరాటే-వాసు, టీజీ పేట- సుభాష్, పేట టీఎస్- గౌసుద్దీన్, రగ్బీ-కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# కామారెడ్డి వరద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయం అందించాలి : సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి..

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 29: కామారెడ్డి పట్టణంలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను సిపిఎం రాష్ట్ర బృందం సందర్శించింది. రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వెంట సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు డీజే నరసింహారావు, ఆర్ వెంకట్ రాములు, శోభన్ నాయక్ లు పర్యటించారు. వీటితోపాటు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ బృందం ఉంది. ఇంటింటికి తిరిగి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అదే సందర్భంలో అక్కడికి వచ్చిన కలెక్టర్ ను నిలదీశారు. కనీసం ప్రజలకు త్రాగడానికి మంచి నీళు



,, ఆహారం, కరెంటు అందుబాటులోకి తేవాలని అన్నారు. వరదలో కొట్టుకొచ్చిన రాళ్లు రప్ప చెత్తాచెదారం ఇంట్లో చేరి బురదమయం అయ్యిందని అన్నారు. ఇంట్లోకి పాములు కూడా వచ్చాయని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో వరదను అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసుంటే ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. వరదల వల్ల బిఆర్ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, జిఆర్ కాలనీ కౌండిన్య నగర్ లలో జాన్ వెస్లీ ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. వందలాది ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యవసర వస్తువులన్నీ కొట్టుకుపోయాయి. ఫస్ట్ ఫ్లోర్ వరకు అన్ని ఇండ్లు పూర్తిగా నీటిలో మునిగిపోయాయని దీనితో వందలాది కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డారని వారికి జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం తక్షణం భోజన సౌకర్యాలు, నీటి సౌకర్యాలు కల్పించాలని, వారికి నష్టపరిహారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి పట్టణంలో జిల్లా వ్యాప్తంగా కూడా వరదల వల్ల అనేక గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు లేక త్రాగునీరు లేక ఎటు వెళ్లలేని పరిస్థితిలో ప్రజలు వెల్లదీస్తున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి అలాంటి గ్రామాలను గుర్తించి వారికి తక్షణం ఆహారం,నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బృందం జిల్లా కలెక్టర్ ఆశిష్ కి తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు చేపడతామని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట పొలాలను, రోడ్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర బృందాన్ని పంపించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని, కామారెడ్డి జిల్లాకు 2000 కోట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి శాసనసభ్యులు కూడా దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట గౌడ్, కొత్త నరసింహులు, మాజీ కౌన్సిలర్ రేణుక, అరుణ్, మోహన్, శ్రీను, సత్యం, రాహుల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి గంగపుత్రుల తెప్పోత్సవం

వేములవాడ,ఆగస్టు 29 (భారత శక్తి) : వేములవాడ పట్టణం, చుట్టుపక్కల గ్రామాల్లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగపుత్రులు పట్టణంలో డప్పు చప్పుల మధ్య ర్యాలీ





నిర్వహించి,గంగాభవాని నామస్మరణతో మూల వాగులో తెప్పోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు వృద్ధి చెందాలని, అన్నదాతల ఇంట సిరులు పండాలని అలాగే చేపలు వృద్ధి చెంది గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగే విధంగా గంగమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మొక్కు కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పర్షయ్య, ఉపాధ్యక్షులు కూర ఎల్లయ్య,గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, కూర దేవయ్య, కూర జంపయ్య, సంఘ సభ్యులు పంపరి అశోక్ ,కూర దేవేందర్, దివిటి గణేష్, పంపరి గోపాల్, మహిళా సంఘ సభ్యులు, కుల సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండలంలోని వరద ప్రభావిత బోగ్గుగుడీశ, అన్నసాగర్ పలు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే మదన్ మోహన్..

కామారెడ్డి, భారత శక్తి )ఆగస్టు 29: ఎల్లారెడ్డి మండలంలోని బోగ్గుగుడిశా, అన్నసాగర్ గ్రామాల్లో ఇటీవల వచ్చిన భారీ వర్షాలతో జరిగిన వరదల కారణంగా ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గ్రామాలను సందర్శించి, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎమ్మెల్యే వరద బాధిత కుటుంబాలతో మాట్లాడి



వారి సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నిరాశ్రయతపై అవగాహన పొందారు. ముఖ్యంగా రైతులతో మాట్లాడి పంట నష్టాలు ఎలా జరిగాయో, ఎంత మేర నష్టం వాటిల్లిందోనని రైతులతో సుదీర్ఘంగా చర్చించారు.అధికారులను కలిసి పంటనష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు ప్రత్యేక ప్యాకేజీలు, ఆర్థిక సహాయం అందేలా ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అధికార యంత్రాంగానికి సరైన సూచనలు ఇస్తూ, తక్షణ సహాయం అందించేలా కూడా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

# గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ..

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 29 (భారత శక్తి) : సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 12 మండలాల పరిధిలో 260 గ్రామ పంచాయతీ లలోని 2268 వార్డులలో 3,52,134 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని ఆగస్టు 31లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2268 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నామని ,జిల్లా %శ్రీశీ% ఎక్కడైనా అదనపు పోలింగ్ కేంద్రం అవసరమంటే వివరాలు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, డివిజనల్ పంచాయతీ అధికారి నరేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 29: శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లాలో అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించారు.

అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జి.ఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలుగకుండా చేపట్టిన విద్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు సరఫరా, రహదారుల పునరుద్దరణ తదితర పనులను వేగవంతం చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువును సందర్శించి వాటర్ ఫిల్టర్ ను పరిశీలించి కామారెడ్డి పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూర్ వాగుపై గల చెక్ డ్యాంను పరిశీలించి వెంటనే మారమ్మత్తు పనులు పూర్తి నీరు నిలువ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

బిక్నూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రమును పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై అరా తీసి పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామం వద్ద కామారెడ్డి, ఎల్లారెడ్డి రహదారిలో ఆర్ అండ్ బి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు ఇబ్బంది సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్.డి.ఆర్.ఎఫ్, రెండు ఎన్డీ.ఆర్.ఎఫ్, బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని ముంపుకు గురైన జి.ఆర్, కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని, దెబ్బ తిన్న రహదారులు, విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించబడుతున్నాయని తెలిపారు.

# మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీకోసం సెర్చింగ్ ఆపరేషన్ టీం..





రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 29 (భారత శక్తి) : ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు.ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు.నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు,మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

# గిరిజన చట్టాలకు అధికారులు తూట్లు..




మణుగూరు,ఆగస్టు 29 (భారతశక్తి): మణుగూరు ఉపరితల గని విస్తరణలో భాగంగా చేపట్టిన సర్వేలో అధికారులు గిరిజన చట్టాలకు తూట్లు పొడిచారని పిసా చట్టం మండల అధ్యక్షుడు సోడే రవి కుమార్, సింగరేణి భూ నిర్వాసిత సంఘం అధ్యక్షులు కోడి నాగరాజులు ఆరోపించారు. శుక్రవారం వాసవినగర్ లోని ఆదివాసీ భవనంలో భూ నిర్వాసితుల సంఘం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు ఓసి విస్తరణలో తిర్లాపురం గ్రామ పంచాయితీ నుండి 73 మంది గిరిజన రైతులు భూములు కోల్పోతున్నారని వారు తెలిపారు. అంతే కాకుండా గతంలో సింగరేణి, రైల్వే లైన్, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు భూములు ఇచ్చి గిరిజన చట్టాలపై అవగాహన లేక న్యాయమైన పరిహారం పొందలేక పోయారన్నారు. ఇప్పుడైనా భూ నిర్వాసితుల చట్టం రెండవ షెడ్యూల్ ప్రకారం న్యాయం చేయాలని కోరారు. బిటీపీఎస్ భూ నిర్వాసితులకు ఏవిధంగా ఉ ద్యోగాలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇచ్చారో అదేవిధంగా సింగరేణి ఓసి విస్తరణ లో కూడా భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న తిర్లాపురం గిరిజన రైతుల కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు, మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని మూడు సార్లు నిర్వహించిన గ్రామసభలో రైతులు డిమాండ్ చేశారన్నారు. నాలుగోసారి కూడా నిర్వహించిన గ్రామ సభలో అదే మాట మీద నిర్వాసితులు ఉండడంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పూర్తిగా సింగరేణికి అనుకూలంగా వ్యవహరిస్తూ భూ నిర్వాసితులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు కూడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తప్పుడు నివేదికలు సమర్పించారని తెలిపారు. 11.07.2025న జరిగిన పిసా గ్రామ సభలో నిర్వాసితులకు ఉద్యోగం ఇస్తేనే భూములు ఇచ్చే పరిస్థితి లేదని నిర్ధారించుకున్న అధికారులు ఉద్దేశపూర్వకంగా కొంతమందిని బయటి నుండి తీసుకువచ్చి గ్రామసభ కోరం ఆమోదం పొందారని వారు తెలిపారు. ఆమోదం పొందిన గ్రామసభ తీర్మానంపై తిర్లాపురం గ్రామపంచాయితీకి చెందిన 73 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హైకోర్టులో కౌంటర్ వేసిన దాఖల్లో అన్ని తప్పుడు నివేదికలు సమర్పించారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి తప్పుడు నివేదికలు హై కోర్టుకు సమర్పించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో భద్రాచలం ఐటీడీఏ పిఓ, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశామని వారు తెలిపారు. భూములు కోల్పోతున్న అసలైన రైతులతో మరల గ్రామ సభలు నిర్వహించి, చట్టాలకు లోబడి గిరిజన రైతులు (భూ నిర్వాసితులు) కోరుతున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుంజా ఆనంద్, కుంజా వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, శరం గణేష్, ఎలిబోయిన సతీష్, కుంజా నాగశర్మ, సోయం నాగేశ్వరరావు, తిర్లాపురం భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు..



ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ), ఆగష్టు 29:

పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో రూ. 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లింగారంతండాలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించామని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.

జీళ్ల చెరువు గ్రామంలో రూ. 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు.

జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.

సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు.

అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యారేజీలతోనే పొలాలు మునుగుతున్నాయనటోళ్లు జవాబు చెప్పాలే

మంథని బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు నీట మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పుట్ట మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపోయాయని అన్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నాయని దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేదని,పెరుగలేదని, ఈ ప్రాంతంతో సంబంధం లేకపోవడం మూలంగానే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగుతో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అందుపెట్టితే ఆ అందుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అందుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆంధ్రా ప్రాంతంలో రైతులు మూడు పంటలు పండిస్తారంటే చూడలేదని, తూర్పు పశ్చమ గోదావరి జిల్లాల్లో తరహాలో మూడు పంటలు పండించేలా ఎదుగుతున్నారనే మంథని ఎమ్మెల్యే కక్ష్యకట్టి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నాడని అన్నారు. ఆనాడు ఈ ప్రాంతా రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తకుండా బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. 40ఏండ్లు మీ కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు ఏకదాటిగా అవకాశం ఇస్తే ప్రాజెక్టులు వృదా, ఈ ప్రాజెక్టులతోనే పంటలు మునిగిపోతాయని మంథని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని, మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయకపోయినా ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులైనా ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. మంథని నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, పోలు కనకరాజు, కనవేన శ్రీనివాస్ యాదవ్, పుప్పాల తిరుపతి, గొబ్బూరి వంశీ, ఎస్ కే యాకూబ్, వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, బోనాల నరేందర్, జావేద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

* స్వాతంత్ర పోరాటం ఇంకా పూర్తి కాలేదు
* సంచార జాతుల విముక్తి జరగాలి..

# ఆగష్టు 31 ప్రత్యేకత ఏమిటో తెలుసా..?

31వ ఆగష్టు.. ఈ తేదీని దేశ చరిత్రలో పెద్దగా ఎవ్వరూ గుర్తు పెట్టుకోరు. స్వాతంత్ర పోరాటం, రాజ్యాంగం, సామాజిక న్యాయం గురించి మనం మాట్లాడుతాం.. కానీ సంచార జాతుల విముక్తి దినోత్సవం అనే పదం ఇంకా చాలా మందికి తెలియదు. ఇది కేవలం ఒక దినోత్సవం కాదు.. ఇది వందల ఏళ్లుగా అణచివేతకు గురైన, "జన్మతోనే నేరస్తులు" అనే ముద్ర వేసుకున్న లక్షలాది సంచారజాతుల కన్నీటి చరిత్రను గుర్తుచేసే రోజు.

విముక్తి అంటే స్వాతంత్ర్యం వచ్చిన రోజు మాత్రమే కాదు. నిజమైన విముక్తి అంటే ఒక వర్గం సమాజంలో గౌరవంగా జీవించగలిగే స్థితి. కానీ సంచారజాతుల విషయంలో అది ఇంకా దూరమైన కల. 1952లో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ రద్దయినా, దాని నీడ ఇంకా వీరి మీదే ఉంది. పాఠశాలల్లోని పిల్లలకు అవమానం, పోలీస్ స్టేషన్లలో అనుమానం, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం.. ఇవన్నీ వీరి నిత్య జీవితంలో భాగం.

కాబట్టి 31 ఆగస్టు అనేది కేవలం చరిత్రను గుర్తు చేసుకోవడం కాదు, "సమాజం ఇంకా తన బాకీ తీర్చుకోలేదనే అంగీకారం".



* **చరిత్రలో నలుగుతున్న చీకట్లు : బ్రిటిష్ పాలనలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ (1871) :**

1871లో బ్రిటిష్ ప్రభుత్వం ఒక దారుణమైన చట్టాన్ని ప్రవేశపెట్టింది క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ : ఈ చట్టం ప్రకారం, కొన్ని సంచారజాతులను "జన్మతః నేరస్తులు"గా గుర్తించారు. వీరంతా చట్టబద్ధంగా నేరస్తులుగా నమోదు చేయబడ్డారు. అంటే:

ఒక చిన్నపిల్ల జన్మించిన వెంటనే అతని పేరుపై "నేరస్థుడి" ముద్ర పడేది.

పోలీస్ స్టేషన్లలో ప్రతీ కుటుంబం రిజిస్టర్ చేయించుకోవాలి.. ఒక ఊరి నుండి మరొక ఊరికి వెళ్లాలంటే పాస్ సిస్టమ్ ద్వారా అనుమతి తీసుకోవాలి.. ఎప్పుడైనా "అనుమానాస్పదంగా" ఉంటే పోలీసులు అరెస్టు చేసుకోవచ్చు. ఇలా వందల జాతుల జీవనం బందీగా మారిపోయింది..

### సంచారం ఒక నేరమా?

భారతీయ సమాజంలో వందల ఏళ్లుగా అనేక వృత్తులు, సంస్కృతులు సంచారజాతులచేత అభివృద్ధి చెందాయి. ఎవరూ చేరని గ్రామాలకు సూర్యుడు ఉదయించకముందే నెత్తిన గంప, సంకన బిడ్డను పెట్టుకొని, స్త్రీలకు అవసరమైన బొట్టు, కాటుక, దువ్వెనలు, గాజులు తీసుకువెళ్ళేది వీరే.. బొమ్మలాట, సంగీతం, జానపద కళలు సామాన్య జనానికి అర్థమయ్యేలా జనాల్లోకి తీసుకెళ్ళింది వీరే...

గడపల వద్దకు వచ్చి కత్తి పదును పెట్టినవారు వీరే. వానకాలం రానున్నదని పూర్వకాలంలో చెప్పిన జ్యోతిష్కులు వీరే.

కానీ బ్రిటిష్ పాలకులకు వీరి జీవన విధానం అర్థం కాలేదు. స్థిర నివాసం లేని జీవితం అంటే "నేరం" అనే తర్కం పెట్టారు. ఇలా ఒక వలస పాలక చట్టం వందల ఏళ్ల వృత్తులను, జీవన విధానాన్ని నాశనం చేసింది.

### రాజకీయ ఉద్దేశ్యం :

బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ చట్టం ద్వారా రెండు ప్రయోజనాలు ఉన్నాయి.. ఒకటి వీరి సంచారం నియంత్రించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల రక్షణ, ఆహారము కల్పించకూడదని వీరిని తిరుగుబాటుదారులనే పేరుతో అణచివేయడం. రెండు సమాజంలో వీరిని "అపరాధులు"గా ముద్ర వేయడం ద్వారా శాశ్వత అనుమాన వాతావరణం సృష్టించడం. అంటే క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ కేవలం చట్టం కాదు ఇది ఒక సామాజిక బంధన యంత్రాంగం.



### స్వాతంత్ర్యం తర్వాతి మార్పులు :

1952 సీటీఏ రద్దు.. కానీ నిజమైన విముక్తి కాదే..

స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వెంటనే రద్దు కాలేదు. 1949లో జాతీయ స్థాయిలో ఈ చట్టంపై వ్యతిరేక వాదనలు వినిపించాయి. చివరికి 1952లో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ రద్దు అయ్యింది. దాంతో వీరిని "డీనోటిఫైడ్ ట్రైబ్స్" గా పిలవడం మొదలుపెట్టారు. కానీ సమస్య ఒకటే "నేరస్థులు" అనే ముద్ర మాత్రం తొలగిపోలేదు. సమాజం వీరిని అంగీకరించలేదు. పోలీసులు ఇంకా వీరిని "అనుమానితులు"గానే చూశారు. ప్రభుత్వ పథకాలు వీరి వద్దకు చేరలేదు.

### విముక్తి తర్వాత వాస్తవాలు :

1952లో సీటీఏ రద్దయింది. కానీ అదే సమయంలో కొత్త చట్టం హ్యాబిట్ల్ ఆఫెండర్స్ యాక్ట్ అంటే హెచో.ఓ. ఏ. తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం "మరోసారి నేరం చేసే అవకాశం ఉన్నవారు" అనే వర్గంలో వీరిని ఉంచారు. అంటే పేరు మారినా, అసలు ముద్ర అలాగే కొనసాగింది.

డీనోటిఫైడ్ (విముక్త), నోమాడిక్ (సంచార), సెమీ నోమాడిక్ (అర్ధ సంచార) తెగలు.. పేరు వెనుక ఉన్న బాధ.. "డీనోటిఫైడ్ ట్రైబ్స్" అనే పేరు విన్నప్పుడు సాధారణ పాఠకుడికి ఇది ఒక సాధారణ వర్గీకరణలా అనిపించవచ్చు. కానీ ఇది చరిత్రలోని ఒక గాయానికి గుర్తు.

"నోటిఫైడ్ ట్రైబ్" అంటే 1871 సీటీఏ లో "నేరస్తులు" అని గుర్తింపు పొందిన తెగలు. "డీనోటిఫైడ్" అంటే 1952 తర్వాత ఆ గుర్తింపు నుంచి విముక్తి పొందిన తెగలు. అంటే ఈ పేరే ఒక కాలం వరకు నేర ముద్ర ఎంత బలంగా వేసిందో చూపుతుంది.

### సంచార జాతులు :

నోమాడిక్ తెగలు అంటే స్థిర నివాసం లేకుండా, ఒక చోట ఎక్కువకాలం ఉండకుండా సంచారం చేసే వర్గాలు. వీరి జీవితం సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి ఉంటుంది.

కత్తుల పదును పెట్టడం.. జానపద కళలు ప్రదర్శించడం.. జానపద వైద్యాలు చేయడం.. ఊరూర వెళ్లి స్త్రీల అలంకరణకి సంబంధించిన వస్తువులు అమ్మడం.. ఇవి వీరి జీవనోపాధులు..

### అర్ధ సంచార జాతులు :

ఇవి పూర్తిగా సంచారజీవనం గడపవు. కొంతకాలం ఒక ప్రాంతంలో ఉంటారు, మళ్లీ ఇంకో ప్రాంతానికి కదులుతారు. వ్యవసాయం, చిన్న చిన్న వృత్తులు, కాలానుగుణ వలస జీవితం వీరి లక్షణాలు.

### న్యాయపరమైన వేదికలు :

### రాజ్యాంగ హామీ :

భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు ఇస్తుంది. ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 21 (జీవన హక్కు) ఇవన్నీ ఈ వర్గాలకూ వర్తిస్తాయి. కానీ వాస్తవంలో మాత్రం ఇవి ఎక్కువగా అందలేదు.

### సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వ్యాఖ్యలు :

న్యాయమూర్తులు పలు తీర్పుల్లో ఈ వర్గాలపై ఉన్న అన్యాయాన్ని గుర్తించారు. ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలో ఇలా ఉంది:

"సమాజం వారిని నేరస్తులుగా ముద్ర వేసింది కానీ రాజ్యాంగం వారిని పౌరులుగా గౌరవించాలి." ఈ మాటల్లోనే సమస్య మొత్తానికి గుండె బలం దాగి ఉంది.

### కమిషన్లు, నివేదికలు :

అయ్యంగార్ కమిటీ (1949) :

సీటీఏ రద్దు చేయడానికి ముందు, ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఇది నేరస్తుల ముద్ర తప్పు అని తేల్చి చెప్పింది. కానీ దాని సూచనలు పూర్తిగా అమలు కాలేదు.

### కాలెల్కర్ కమిటి (1953-55) :

డీ.ఎన్.టి. ల సమస్యలపై మొదటి సారిగా రాష్ట్రస్థాయిలో సిఫారసులు చేసింది. విద్యలో ప్రత్యేక రిజర్వేషన్.. ఉపాధి పథకాలు.. పోలీస్ వేధింపుల నివారణ.. అయితే ఇది కూడా కాగితాలకే పరిమితం అయింది.

### రేణుకే కమీషన్ (2008) :


డా. బాలకృష్ణ రెణుకే చైర్మన్ గా ఏర్పడిన ఈ కమిషన్ చరిత్రాత్మకమైన నివేదిక ఇచ్చింది. 10 కోట్లకు పైగా జనాభా ఈ వర్గాలకు చెందినదని పేర్కొంది. వీరికి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని సూచించింది. అన్ని రాష్ట్రాలు గణాంకాలు సేకరించి వర్గీకరణ చేయాలని సిఫారసు చేసింది.

### బికురంజి ఇదాతే కమీషన్ (2015) :

శాశ్వత కమీషన్ ఏర్పాటు చేయాలని అదే విధంగా డెవలప్మెంట్ బోర్డు మరియు స్కాలర్షిప్స్, పిల్లలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించుట గురించి.

### నీతి ఆయోగ్ అంచనాలు (2018) :

జాతీయ స్థాయిలో డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేసినప్పటికి, డీనోటిఫైడ్ (విముక్త), నోమాడిక్ (సంచార), సెమీనోమాడిక్ (అర్ధ సంచార) తెగలు కలిపి దేశంలోనే అతి పెద్ద అట్టడుగున ఉన్న వర్గం వీరిదే అని గుర్తించినందున, నిధుల లేమి కారణంగా వీరికి ఇప్పటి వరకు ఎలాంటి సాయం అందట్లేదు, అంతేకాకుండా వీరిలో ఏ రాష్ట్రంలో ఎవరు ఎస్టీ కింద ఉన్నారు, ఎవరు ఎస్సీ కింద ఉన్నారు, ఎవరు ఓ.బి.సి. కింద ఉన్నారు అన్న గందరగోళం ఇంకా కొనసాగుతూనే ఉంది.



### తెలంగాణలో ప్రత్యేక పరిస్థితులు :

తెలంగాణలో సుమారు 70కి పైగా సంచారజాతులు ఉన్నాయి. వీరిలో చాలా వర్గాలు ఒకచోట వర్గీకరించబడకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు చేరుకోలేకపోతున్నాయి. కొన్ని వర్గాలు ఎస్సీ కింద ఉన్నాయి. కొన్ని ఎస్టీ కింద ఉన్నాయి. మరికొన్ని ఓ.బి.సి. జాబితాలో చేరాయి. ఇంకా కొన్ని కులాలు ఏ జాబితాలో లేకుండా కొట్టుమిట్టాడుతున్నాయి. దీని ఫలితంగా ఒకే సంచారజాతి కుటుంబంలో తండ్రి ఓ.బి.సి. కింద, తల్లి ఎస్సీ కింద, పిల్లలు రిజర్వేషన్ లేకుండా ఉండే పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి.

### ఉద్యమాలు :

తెలంగాణలో సంచారజాతుల సంఘాలు, ఫోరమ్లు నిరంతరం డిమాండ్లు పెడుతున్నాయి: జాతీయ స్థాయిలో 13శాతం జనాభా కలిగిన వీరికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్లో ఏ, బి, సి, డి వర్గీకరించి ప్రత్యేక కోటా ఇవ్వాలి. ఇళ్ల మంజూర్లు, భూముల పంపిణీ జరగాలి. వీరి కుల వృత్తులను, సాంస్కృతిక కళల పరిరక్షణకు తగిన ఏర్పాటు చేయాలి..

### రాజకీయ ప్రతినిధిత్వం లేని వర్గం :

సంచారజాతుల సమస్యలో ఒక ప్రధాన అంశం రాజకీయ ప్రతినిధిత్వం లోపం. రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, లకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇచ్చింది. కానీ సంచారజాతులు స్పష్టంగా వీరి హక్కులు తారుమారు అయ్యాయి. ఒకే జాతి వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు వర్గాలుగా వర్గీకరించబడింది. ఉదాహరణకు ఒక జాతి మహారాష్ట్రలో ఓ.బి.సి., కర్ణాటకలో ఎస్సీ, ఆంధ్రప్రదేశ్లో ఎస్టీగా గుర్తింపు పొందింది. దీని వల్ల వీరు సార్వత్రిక రాజకీయ శక్తిగా ఎదగలేకపోయారు.

### ప్రతినిధులు లేని శబ్దం :

పార్లమెంట్లో, అసెంబ్లీలలో వీరి కోసం మాట్లాడే నాయకులు గానీ, కొట్లాడే పాలకులు గానీ ఎవరూ లేరు. పెద్ద కులాలు, వర్గాల సమస్యలు బలంగా వినిపిస్తాయి. కానీ సంచారజాతుల డిమాండ్లు "ముఖ్యమైన ఓటు బ్యాంక్ కాదు" అన్న దృష్టితో పక్కన పెట్టబడ్డాయి.

### ప్రభుత్వం చేయవలసినవి :

సంచారజాతుల సమస్య పరిష్కారం కోసం కేవలం మాటలే కాదు, సామాజిక, రాజకీయ, ఆర్థిక పునరావాసం అవసరం.

1. ప్రత్యేక రిజర్వేషన్ చట్టం డీ.ఎన్.టి.లు, ఎన్.టి.లు, ఎస్.ఎన్.టి.లకు ప్రత్యేక కోటా ఇవ్వాలి.

2. సమగ్ర గణాంక సేకరణ ప్రతి రాష్ట్రం వీరి సంఖ్యలు ఖచ్చితంగా నమోదు చేయాలి.

3. విద్యలో హక్కులు, ప్రత్యేక వసతి గృహాలు, స్కాలర్షిప్లు, కోచింగ్ సెంటర్లు.

4. ఆరోగ్య హక్కులు మాతృశిశు సంక్షేమం, ఆరోగ్య బీమా, మొబైల్ క్లినిక్ లు.

5. వృత్తుల పునరుద్ధరణ కళలకు సబ్సిడీలు, మార్కెటింగ్ సాయం.

6. సాంస్కృతిక పరిరక్షణ జానపద కళలకు ప్రత్యేక అకాడమీలు.

7. న్యాయ రక్షణ పోలీస్ వేధింపులు అరికట్టేందుకు నోడల్ అధికారులను నియమించి ప్రత్యేక చట్టాలు చేయాలి.

### ముగింపు :

31 ఆగస్టు సంచారజాతుల విముక్తి దినోత్సవం. ఇది కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదు. ఇది మనకు ఒక కఠినమైన ప్రశ్న వేస్తుంది: "1952లో చట్టపరమైన విముక్తి ఇచ్చాం. కానీ సమాజం, ప్రభుత్వం నేడు కూడా నిజమైన విముక్తి ఇచ్చిందా?" అంటే లేదనే చెప్పాలి.

అసలైన విముక్తి అంటే.. :పిల్లలు పాఠశాలలో అవమానం లేకుండా చదవడం... కుటుంబాలు గౌరవంగా నివాసం పొందడం.

కళాకారులు బతికే స్థితి పొందడం. సమాజం వీరిని పౌరులుగా గౌరవించడం.

31 ఆగష్టు మనందరికీ పిలుపు.. సంచార జాతుల హక్కులు సాధించేవరకు స్వాతంత్రం పూర్తి కాలేదు..

సత్యనారాయణ
గుండ్లపల్లి
అధ్యక్షుడు
తెలంగాణ డి.ఎన్ .టి
అడ్వకేట్స్ ఫారం
9440466194



# వృద్ధాశ్రమానికి చేయుత....

* ఫ్రీ ఓల్డేజ్ హోమ్ సభ్యులకు సత్కారం..
* రెసిడెంట్స్ అసోషియేషన్ వారి కార్యక్రమం..
* గణేష్ మహోత్సవాల సందర్భంగా మంచి కార్యక్రమం..
* రూ. 5000 డొనేషన్ చెక్కు అందజేసిన రేకలా లక్ష్మీనారాయణ..



ఎల్బీనగర్ , భారత శక్తి : లక్ష్మి నగర్ కాలనీ, బోడుప్పల్ నందు రెసిడెంట్స్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న గణేష్ మహోత్సవవాల సందర్భముగా.. ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించారు.. వనస్థలిపురం ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ నందలి వృద్ధులను ఆహ్వానించి వారిని సత్కరించారు.. ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్, వనస్థలిపురం నిర్వాహకులు పెద్ది శంకర్ కి, రెసిడెంట్స్ అసోసియేషన్ తరుపున రేకలా లక్ష్మినారాయణ రూ. 5,000/ డొనేషన్ చెక్కు అంజేశారు.. ఓల్డ్ ఏజ్ హోమ్ నందలి వృద్ధుల తరుపునుంచి ఆయన అసోసియేషన్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు..

# గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎల్బీనగర్ ఆగస్టు 29 :భారత శక్తి: గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్




ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నించడం బాధాకరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు అన్యాయం జరగదు అన్నారు. అడ్వెంచర్ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

# విశ్వాసం చూపే కుక్కలపై దౌర్జన్యకాండ తగదు..



భైరవ అనే పదం ఎంతో గొప్పగా ఉంటుంది.. భైరవ అంటే కుక్క.. ఇక మన ధర్మంలో కాలభైరవ ప్రాశస్తి ఎంతో ప్రాచుర్యం పొందింది.. కాలభైరవ స్వామిని మనసారా పూజిస్తే జీవితంలో అన్ని కోర్కెలు నెరవేరతాయని నమ్ముతాం.. అయితే ప్రస్తుతం వీధి కుక్కలు అనే అంశం ఇప్పుడు హాట్ టాపిగ్ గా మారింది.. ఢిల్లీలో వీధి కుక్కలను పరిపారేయాలని కోర్టు ఆదేశించింది.. ఈ ఆదేశాలపై సర్వత్రా వ్యతిరేకత రావడంతో ఆ ఆదేశాలను ఉపసంహరించుకుంది.. మానవతా దృక్పధంతో ఆలోచించి ఒక పరిష్కారం తేవాలని నిర్ణయించుకుంది.. అసలెందుకు ఇలాంటి నిర్ణయాలు వెలువడుతున్నాయి..? వీధి కుక్కలపై ఎందుకు వ్యతిరేక భావాలు రేగుతున్నాయి..? ఒక్కసారి ఆలోచిద్దాం.. కుక్కలకు టర్నింగ్ ఇస్తే ప్రమాదకర దుండగులను సులువుగా పట్టుకుంటాయి.. ఎంతో మందిని కాపాడిన ఘనమైన చరిత్ర కుక్కలకు వుంది.. ఇది ఎప్పుడూ మర్చిపోవద్దు.. మనతో పాటు అనేక జంతువులు జీవిస్తున్నాయి.. వాటన్నిటికీ మనతోబాటు జీవించే హక్కు వున్నప్పుడు వీధి కుక్కలకు ఎందుకు లేదు..? వీధి కుక్కలు కరిస్తే రేబీస్ అనే వ్యాధి ప్రభలుతుందని.. అది ప్రాణాంతకమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.. ఇది వాస్తవం.. కానీ వాటికి ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది.. ఆకలి.. అవును వీధి కుక్కలకు తగినంత ఆహారం దొరకడం లేదు.. దాంతో మానసికంగా అవి కృంగిపోతున్నాయి.. ఈ క్రమంలో వాటి శరీరాల్లో ఒక విధమైన రసాయనిక చర్య జరుగుతోంది.. ఆ చర్యతో కుక్కల శరీరం విషపూరితం అవుతోంది.. అవి కరచినప్పుడు వాటి దంతాలద్వారా రేబిస్ క్రిములు మనుషుల శరీరాల్లోకి ప్రవేశిస్తున్నాయి.. ప్రమాదకరంగా మారుతున్నాయి.. మరి కేవలం వాటిని సమాజానికి దూరంగా తరిమేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందా..? అంటే సమాధానం దొరకడం లేదు.. చాలా మంది జంతు ప్రేమికులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు మంచి సూచనలు ఇస్తున్నాయి.. వాటిని అమలు పరచగలిగితే ఈ సమస్య పెద్ద జటిలమైనది కానీ కాదు.. వీధి కుక్కలా వినాశనం కోరుకోకుండా.. మానవతా దృక్పధంతో ఆలోచించాలని "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "కోరుతోంది..



**హైదరాబాద్, ఆగష్టు 29 (భారత శక్తి) :** హైదరాబాద్ నగరంలోని ప్రతి వీధి, ప్రతి మూలలోనూ కుక్కల గుంపులు కనిపించడం ఇప్పుడు సాధారణం అయిపోయింది. వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు దాడులు, మరోవైపు ఆకలి, వ్యాధులతో అల్లాడుతున్న ఈ జంతువుల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. పశుసంవర్ధక శాఖ అంచనాల ప్రకారం నగరంలో లక్షకు పైగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. ప్రతి ఏడాది వాటి సంఖ్య 10-15 శాతం వరకు పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సరైన నియంత్రణ లేకపోవడం, నిర్లక్ష్యం ఈ పరిస్థితికి దారి తీసిందని నిపుణుల అభిప్రాయం ఇటీవల కుక్కల దాడులు పెరగడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. చిన్న పిల్లలపై దాడులు, వాహనదారులపై దూకడం వంటి ఘటనలు పలు ప్రాంతాల్లో నమోదవుతున్నాయి. కొన్నిసార్లు ఈ దాడులు ప్రాణాంతకమయ్యాయి. దీంతో రాత్రివేళల్లో రోడ్లపై తిరగడానికి ప్రజలు భయపడుతున్నారు. అయితే మరోవైపు వీధి కుక్కలు కూడా ఆకలి, దాహం, వ్యాధులతో బాధపడుతున్నాయి. రోడ్డు పక్కన పడేసిన చెత్తలో ఆహారం కోసం వెతకడం, వర్షం పడితే వణుకుతూ రోడ్డు పక్కనే గడపడం వాటి దైనందిన జీవితం. సరైన ఆశ్రయం లేక, చికిత్సలు అందక చిన్న వయసులోనే చనిపోతున్నాయి. "కుక్కలు శత్రువులు కావు. అవి కూడా మనలాంటి జీవులే. ఆకలితో, భయంతోనే దాడి చేస్తాయి. వాటికి ఆహారం, నీరు, టీకాలు అందిస్తే సమస్య తక్కువ అవుతుంది" అని జంతు హిత సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. వీధి కుక్కల కోసం ప్రత్యేక ఆశ్రమాలు, టీకా శిబిరాలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు వీధి కుక్కల నియంత్రణ కోసం శస్త్రచికిత్సలు, టీకా కార్యక్రమాలు చేపడుతున్నారు. "ప్రతి నెలా వందల సంఖ్యలో కుక్కలకు శస్త్రచికిత్సలు చేస్తున్నాం. కానీ సమస్య పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి" అని అధికారులు తెలిపారు. మరీ ముఖ్యంగా వీధి కుక్కల సమస్యను కేవలం ప్రమాదంగా మాత్రమే కాకుండా, మానవత్వం కోణంలో కూడా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. సమాజంలో కొందరు కుక్కలకు ఆహారం పెడుతూ, నీళ్లు ఇస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. "మనుషుల కరుణే వీధి కుక్కలకు నిజమైన రక్షణ" అని జంతు ప్రేమికులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఎంతో ఖరీదైన ఆహారాన్ని వేదులపాలు చేస్తుంటాం.. అలా వృధా చేయకుండా కుక్కలకు అందించగలిగితే.. అవి తమ ఆకలి తీర్చుకుని కృతజ్ఞతగా ఉంటాయి.. అలాగే చాలామంది సంపన్నులు లక్షలు వెచ్చించి కుక్కలను కొని పెంచుకుంటుంటారు.. తప్పులేదు.. కానీ వాటిపై పెట్టే ఖర్చులో ఒక్క శాతం వీధికుక్కల కోసం కేటాయించగలిగితే సగం సమస్య పరిష్కారం అవుతుంది.. వీధి కుక్కలను దైవాలుగా భావించకపోయినా పర్వాలేదు.. కనీసం మనతో బాటు బ్రతుకుతున్న జీవాలు అని గుర్తిస్తే చాలు.. సమాజంలోని ప్రతి ఒక్కరు నెగెటివ్ గా కాకుండా కొంచం పాజిటివ్ గా ఆలోచిస్తే ఎంతో మంచిది.. మనం గొప్పగా చెప్పుకుంటున్న కొన్ని సోకాల్డ్ పత్రికలు వీధి కుక్కలా గురించి చాలా దారుణంగా రాస్తున్నారు.. అలాంటి పిచ్చి పనులు చేయకుంటే ఎంతో మంచిది.. మనిషి కంటే విశ్వాసంగా జంతువు కుక్క.. అలాంటి కుక్కల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపడం ఎంతో అవసరం.. వీధి కుక్కల సమస్యను పూర్తిగా పరిష్కరించాలంటే ప్రభుత్వం, జంతు హిత సంఘాలు, ప్రజలు కలిసి కృషి చేయాలి. నియంత్రణ చర్యలతో పాటు కరుణ, మానవత్వం కూడా అవసరం. వీధి కుక్కలు శత్రువులు కాదు.. అవి మనతో పాటు బ్రతుకుతున్న జీవులు అని సమాజం గుర్తిస్తే, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " సవినయంగా వేడుకుంటోంది.. ప్రతిరోజూ ఒక కుక్కకి ఒక్క పూటైనా ఆహారం పెడదాం.. ఇదే మన నినాదం కావాలి..

## చైనాతో బంధంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. ఆ మూడే ఆధారం!

**ఢిల్లీ, ఆగష్టు 29 :** భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది కజన్‌లో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలలో సానుకూల పురోగతి కనిపిస్తోందని మోదీ గుర్తు చేశారు. "భూమిపై అతిపెద్ద దేశాలు, పొరుగున ఉన్న భారత్‌చైనాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే, అది కేవలం ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు కూడా ఎంతో మేలు చేస్తుంది," అని ప్రధాని అభిప్రాయపడ్డారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడటానికి ఇది చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరతను ప్రస్తావిస్తూ, ఆర్థికంగా బలమైన దేశాలైన భారత్‌చైనా కలిసి పనిచేయడం ఎంతో అవసరమని మోదీ నొక్కిచెప్పారు. ప్రపంచ ఆర్థిక క్రమానికి స్థిరత్వం తీసుకురావడంలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటనకు రావడం, ఇప్పుడు ప్రధాని మోదీ చైనాకు వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రామసేతుకు జాతీయ హోదా: కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

**ఢిల్లీ, ఆగష్టు 29 (భారత శక్తి) :** రామసేతువును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సుప్రీంకోర్టు కీలక ముందడుగు వేసింది. ఈ అంశంపై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట సమయంలోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ స్వామి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) డైరెక్టర్, ఏఎస్ఐ తమిళనాడు ప్రాంతీయ డైరెక్టర్ ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా దత్తా మఖిజా, న్యాయవాది సత్య సబర్వాల్ వాదనలు వినిపించారు. రామసేతువును జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించే విషయంలో తన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రామసేతువుకు సంబంధించిన మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**అమరావతి, ఆగష్టు 29 (భారత శక్తి) :** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగంలో ఏకంగా లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. విశాఖలో జరిగిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలు, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. ప్రస్తుతం దేశ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 35 శాతంగా ఉందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని అన్నారు. ఇప్పటికే 'ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఏపీ, దేశానికే 'ఆక్వా హబ్'గా కూడా నిలుస్తోందని ఆయన గుర్తుచేశారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం 'ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0'ను అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. రూ. 200 కోట్లకు పైబడిన పెట్టుబడులను 'మెగా ప్రాజెక్టు'లుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. కేవలం పెట్టుబడులే కాకుండా, ఆవిష్కరణలకు కూడా పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో, ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తాయని భరోసా ఇచ్చారు. మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లను అందిపుచ్చుకుంటూ, ప్రపంచస్థాయి బ్రాండ్లను భారతదేశం నుంచి తయారు చేయాలన్నదే తమ ఆశయమని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఏపీ చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషకరమని అన్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**హైదరాబాద్, ఆగష్టు 29 (భారత శక్తి) :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట, సికింద్రాబాద్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. కార్యాలయాల్లో విధులు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ఫ్లైఓవర్ల కింద, బస్‌స్టాప్‌ల వద్ద తలదాచుకున్నారు.

**ప్రాజెక్టులకు జలకళ**

తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జోరువానలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టుకు ప్రస్తుతం 4,30,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా, 39 ప్రధాన గేట్ల ద్వారా 5,04,455 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 38 గేట్లు తెరిచి 6,79,019 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు

**హైదరాబాద్, ఆగష్టు 29 (భారత శక్తి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్‌ఉన్‌నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

**జపాన్, ఆగష్టు 29:** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియాజపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది.

## ఫోన్ కాల్ లీక్.. ఊడిన థాయిలాండ్ ప్రధాని పదవి!

**థాయిలాండ్ , ఆగష్టు 29 :** ఒక్క ఫోన్ కాల్ లీక్ ఒక దేశ ప్రధాని పదవిని కూల్చేసింది. థాయిలాండ్‌లో సంచలనం సృష్టించిన ఈ ఘటనలో, ఆ దేశ అతి పిన్న వయస్కురాలైన ప్రధాని పటోంగ్టార్న్ షినవత్రా తన పదవిని కోల్పోయారు. నైతిక ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించారన్న కారణంతో ఆమెను తక్షణమే పదవి నుంచి తొలగిస్తున్నట్లు థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. ఏడాది క్రితమే ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆమె, ఇప్పుడు అనూహ్యంగా పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఈ ఏడాది మే నెలలో థాయిలాండ్, కంబోడియా మధ్య సరిహద్దు వివాదం తలెత్తింది. ఈ ఉద్రిక్తతల నడుమ ప్రధాని షినవత్రా కంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణలో ఆమె థాయ్ సైన్యాధికారిపై విమర్శలు చేశారు. ఈ ఆడియో రికార్డింగ్ కాస్తా బయటకు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగింది. సరిహద్దు వివాదం నెలకొన్న సమయంలో సొంత సైన్యాన్ని విమర్శించడం, పొరుగు దేశ నేతకు అనుకూలంగా మాట్లాడటం జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.